




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శనివారం | 11 అక్టోబరు 2025 | పేజీలు 8


## బాపట్ల జిల్లా పురోభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి





4 లో...



## దీపావళి భద్రత, ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

### రౌడీ ఎలిమెంట్స్, గంజాయి, మహిళలపై నేరాల నివారణకు చర్యలు చేపట్టాలి

### జిల్లా పోలీసు అధికారుల సమీక్షలో గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్ష సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజి జిల్లాలో ప్రస్తుత నేర పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించి, పలు సూచనలు చేశారు. ప్రాపర్టీ, రౌడీ ఎలిమెంట్స్, గంజాయి, మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళలపై జరిగే నేరాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బాడీలి, ఆర్థిక నేరాలలో టాప్ 10 ముద్దాయిలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాత్రి, పగలు డ్రోన్ పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత





వివరించి వాటి ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్‌కి ప్రాధాన్యతనిస్తూ, అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, గాంబ్లింగ్ వంటి వాటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా తయారీ, నిల్వ, విక్రయం వంటి కార్యక్రమాలు నిర్వహించే వారు ప్రభుత్వ నిబంధనలు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల

మిగతా 6లో

## మంత్రి అనగాని సారథ్యంలో మారుతున్న రూపురేఖలు

### రూ.49 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో

రేపల్లె, మేజర్‌న్యూస్: అభివృద్ధి సాధకుడు మంత్రి అనగాని సత్యప్రసాద్ సారథ్యంలో రేపల్లె నియోజకవర్గంలో రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. తాజాగా రేపల్లె - తుమ్మల గంగడిపాలెం డబుల్‌లైన్ రోడ్డు విస్తరణ, బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం సిఆర్ఐఎఫ్ నిధుల కింద రూ.49 కోట్లు మంజూరు చేస్తూ కూటమి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ నేపథ్యంలో రేపల్లెలో రోడ్ల అభివృద్ధి పనులు ఊపందుకోనున్నాయి. గత వైకాపా విధ్వంస పాలనలో వెనుకబడిన రేపల్లె నియోజవర్గంలో ఇప్పుడు ఎక్కడా చూసినా అభివృద్ధి పరుగులు పెడుతోంది. ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా రేపల్లె నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం పరితపించే అనగాని సత్యప్రసాద్ మంత్రిగా అభివృద్ధిలో తనదైన మార్క్ చూపిస్తున్నారు. నియోజకవర్గంలో ధ్వంసమైన రోడ్ల అభివృద్ధితో పాటు స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి దాదాపు 100 ఏళ్లుగా రోడ్లు లేని మారుమూల గ్రామాల్లో సైతం కొత్తగా రోడ్ల నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయిస్తున్నారు 2019-2024 మధ్య నాటి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా రేపల్లె నియోజకవర్గంలో రోడ్ల సమస్యలపై అనగాని ఎన్నోసార్లు గళమెత్తినా, ప్రజలతో కలిసి



ఉద్యమించినా గత వైకాపా ప్రభుత్వం ఏనాడు పట్టించుకున్న పాపానా పోలేదు. అడుగడుగునా గుంతలు తేలిన రహదారులతో ప్రజలు నరకం అనుభవించారు. 2024లో రేపల్లె ప్రజల ఆశీర్వాదంతో వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి, చంద్రబాబు, లోకేష్ ఆశీస్సులతో మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి సరికొత్త పంథాతో రేపల్లె నియోజకవర్గం అభివృద్ధికి

మిగతా 6లో

## 'సూపర్ జీఎస్టీ'పై ప్రజల్లో అవగాహన పెరగాలి

### ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : సూపర్ జీఎస్టీపై ప్రజల్లో అవగాహన పెరగాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని కాపు కల్యాణ మండపంలో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్'లో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఈనెల 10, 11 తేదీల్లో 'గ్రేట్ ప్రకాశం డిస్ట్రిక్ట్ షాపింగ్ ఫెస్టివల్' అనే శీర్షిక జరుగుతోందన్నారు. జీఎస్టీ తగ్గిన రేట్ల ప్రయోజనాన్ని డీలర్లు వినియోగదారులకు అందించాలని, ఈ ప్రదర్శనను ఉత్తమ మార్కెటింగ్ వేదికగా ఉపయోగించుకోవాలని, వారి అమ్మకాలను పెంచుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్ వస్తువులపై తగ్గిన రేట్ల కారణంగా ఈ ప్రదర్శనను సందర్శించి షాపింగ్ను ఆస్వాదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రకాశం జిల్లా వాణిజ్య పన్నుల శాఖ చేసిన కృషిని, ఈ విషయంలో సహకరించిన వాణిజ్య సంఘాలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఏఎంసి ఛైర్మన్ ఆర్. వెంకటరావు, జిల్లా ఎస్‌జీఎస్ఎస్ ప్రచార నోడల్ అధికారి సత్య ప్రకాశ్ ఉన్నారు.





## ఘనంగా దామచర్ల వెంకట కృష్ణారావు జన్మదిన వేడుకలు

స్వగ్రామం తూర్పునాయుడుపాలెంలో సంబరాలు

కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసిన పెద్దాయన

నాన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కుటుంబ సభ్యులు

వల్లూరమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర, ఒంగోలు ప్రముఖులు

8 లో...

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## దివీస్ లేబొరేటరీస్‌లో ఉద్యోగాలకు 12 మంది ఎంపిక

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో దివీస్ లేబొరేటరీస్‌లో ఉద్యోగాలకు 60 మంది హాజరయ్యారు. వారిలో 12 మందిని ఎంపిక చేసి, మరో 28 మందిని 2026 ఫిబ్రవరిలో నిర్వహించే రెండవ ఫేజ్‌కు షార్ట్ లిస్టు రూపొందించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ చెప్పారు. శుక్రవారం కళాశాలలో తీర ప్రాంత నిరుద్యోగులు ఉపాధి కల్పించేందుకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపికైన నిరుద్యోగులకు నియామక పత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో దివీస్ లేబొరేటరీస్ హెచ్ఆర్, కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ నిర్వాహకులు, కార్యాలయ సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఫీవర్ సర్వే నిర్వహించిన వైద్య సిబ్బంది

పెద్దారవీడు, మేజర్ న్యూస్. చట్లమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో నీ రేగుమానుపల్లి గ్రామము నందు వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే చేసి జ్వరం మరియు చిరు వ్యాధుల తో బాధ పడుతున్న వారికీ మందులు ఇవ్వటం, రక్త పరీక్షలు చేయటం జరిగినది. ప్రజలు ఇంటి పరిసరాల లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, కాచి చాల్లార్చిన నీటిని త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దోమలు కుట్ట కుండా దోమతేర లు వాడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ ఏ. భరత భూషన్, ఎల్టి బి. నవీన్ కుమార్, ఆశా కార్యకర్తలు వెంకటమ్మ, మల్లేశ్వరి లు పాలుగోన్నారు.



## రాష్ట్రంలో 125 ఆర్టిజం సెంటర్స్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్టిజంతో బాధపడుతున్న వారికి ఉచిత విద్యను అందించేందుకు 125 సెంటర్లును ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు భవత సెంటర్ల స్టేట్ అబ్జర్వర్ మల్లికార్జున్ అన్నారు.కర్లపాలెం ఇందిరానగర్ లోని ప్రత్యేక అవసరాలు కలిగిన భవిత సెంటర్ ను సందర్శించారు.పిల్లల పురోగతిని పరిశీలించారు. రికార్డులను తనిఖీలు నిర్వహించి సంతృప్తిని వ్యక్తం చేశారు.పిల్లల హాజరు శాతంను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ మాట్లాడుతూ కర్లపాలెం భవిత సెంటర్ లోని చిన్నారులు 67 మంది 6 వేలు చప్పున తల్లి అకౌంట్ లో నగదు జమ అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో సహిత విద్య జిల్లా సమన్వయకర్త జ్యోస్నా,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ,ఉపాధ్యాయులు నరాలశెట్టి లక్ష్మీ ప్రసన్న ,చందన,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలో మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలు

సిఎస్ పురం,మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని కస్తూర్భా గాంధీ విద్యాలయం నందు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అధ్వర్యంలో ఘనంగా నిర్వహిఒచారు. ఈసందర్భంగా విద్యార్థినులచే వివిధ రకాల వ్యాయమం చేయించి వ్యాయామం మీద అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు మానసికంగా ఆరోగ్యవంతంగా ఉండాలంటే తమ దినసరి చర్యల్లో వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అదేవిధంగా వ్యాయామం ప్రశాంతత మానసికస్థైర్యం సురక్షిత ఆరోగ్యం ఉంటుందని తెలిపి వ్యాయామం గురించి ఛాయాచిత్రం ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేష్మ,కెజిబివి సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి: జయంతిబాబు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగినటువంటి మూడో మహాసభల్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతానికి ఆశాజ్యోతి అయినటువంటి వెలుగొండ ప్రాజెక్టును రాజ కీయ నాయకుల నిర్లక్ష్యం కారణంగా సుమారు 30 సంవత్సరాల నుండి పనులు నత్తనడక జరుగుతున్నాయని కొత్తగా ఏర్పడినటువంటి కూటమి ప్రభుత్వమైన వెంటనే పూర్తి చేయాలని లేనిపక్షంలో రైతుల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని వారన్నారు. రైతుల పండించిన వంటి పంటలకు గిట్టుబాటు ధరలు ఉండట్లేదని,సీజన్,వారిగావిత్తనాలు సరఫరా చేయాలని, పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, మిర్చికి పొగాకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆహారధాన్యాలకుప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమనికి ఏరువా పాపిరెడ్డి అధ్యక్షత వహించగా ఈ మహాసభల్లో రైతు సంఘం జిల్లా నాయకులుడి. సోమయ్య, మార్కాపురం మండల కార్యదర్శి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుమ్మా బాల నాగయ్య తర్లుపాడు మండల నాయకులు పాల్గొన్నారు. అనంతరము నూతన కంపెనీ ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ కన్వీనర్ గా ఏరువ పాపిరెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు సత్యనారాయణ కోలగట్ల సత్యనారాయణ రెడ్డి, పిన్ని కావాలి రాజు, గాలి నెమలి రెడ్డి, కోలగుట్ల శ్రీనివాసరెడ్డి, పొట్లపాటి కాశయ్య, దొడ్డ సుబ్బారెడ్డి, అవి చిన్న కాశిరెడ్డి తదితరును ఎన్నుకోవడంజరిగింది.

## మానసిక దివ్యాంగులకు అండగా నిలుద్దాం: అబ్దుల్ గఫార్




కనిగిరి, మేజర్‌న్యూస్: శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమేనని మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.శుక్రవారం ఎస్ కె ఆర్ మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల నందు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి. రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయసేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో ఏదో ఒక రూపంలో ఒత్తిడి గురవుతూ ఉంటారని వారు మానసిక రుగ్మతలకు గురవుతుంటారని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల నుంచి మాన సిక దివ్యాంగులకు సహకారం అందించాలని సూచించారు. మానసిక దివ్యాంగులకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. మానసిక దివ్యాంగులు బహి రంగ ప్రదేశాలలో కనిపిస్తే మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాలని తద్వారా వారికి ఉచితంగా చికిత్స చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,పారా లీగల్ వాలంటీర్లు అర్నూరి తిరుపతయ్య,మదన్ మోహన్ రెడ్డి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఆత్మ' ఫాం స్కూల్ ఆధ్వర్యంలో కంది పంటపై మెళకువలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని, తుమ్మలచెరువు గ్రామంలో శుక్రవారం 'ఆత్మ' సంస్థ సహకారంతో కంది పంటపై ఫాం స్కూల్ కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి, అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల వ్యవసాయ అధికారిణి పి. జోష్ణ దేవి మాట్లాడుతూ, ఫాం స్కూల్ విధానంలో భాగంగా మొత్తం ఆరు సెషన్లు నిర్వహిస్తామని, ఇది మూడో సెషన్ అని తెలిపారు. గతంలో జరిగిన మొదటి సెషన్‌లో రైతులను ఎంపిక చేయడం, మట్టి పరీక్షల ప్రాముఖ్యత, శాస్త్రీ యంగా మట్టినమూ నాలను ఎలాసేకరించాలనే విషయాలపై అవగాహన కల్పించామన్నారు. ఇక రెండవ సెషన్‌లో కంది పంటకు విత్తన శుద్ధి యొక్క ఆవశ్యకతను వివరిస్తూ, రైతులతో ప్రత్యక్షంగాడెమో నిర్వహించి చూపిం చామని గుర్తుచేశారు. ప్రస్తుత మూడో సెషన్‌లో భాగంగా, పంట పొలాన్ని ఎప్పటికప్పుడు పరిశీ లించడం, పంటకు మేలు చేసే మిత్ర పురుగు లను, నష్టం కలిగించే శత్రు పురుగులను గుర్తిం చడం వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) దేవేంద్ర, ఆత్మ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ వాణి, గ్రామ వ్యవసాయసహాయకులుమల్లికార్జున్,అరవింద్,మరియుపెద్దసంఖ్యలో స్థానికరైతులుఉత్సాహంగాపాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడివో



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిచర్ల, బాదినేని పల్లె గ్రామ సచివాలయాలను శుక్రవారం నాడు స్థానిక ఎంపీడీవో ఎస్ సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా సిబ్బంది గైర్హాజరు సమయ పాలన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందికి ఇదే పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం సర్వేలు, సంక్షేమం, నివేదికలు ఇలా సిబ్బంది ద్వారా ఎన్నో రకాల పనులు నిర్వహిస్తుంటే సిబ్బంది సమయానికి రాకపోవ టం, రాని పరిస్థితుల్లో పై అధికారులకు సమా చారం ఇవ్వకపోవడం, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, దీనిని సిబ్బంది మార్చుకున్నట్లయితే ఎవరికి వారికి మంచిగా ఉంటుందన్నారు. సచివాలయాల్లో హాజరు పట్టి, మూమెంట్ రిజిస్టర్, ఆన్లైన్ అటెండెన్స్, ఇతర రికార్డులను, పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రాముఖ్యంగా డిడివోలుగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులు సంబంధించిన సచివాలయ సిబ్బందికి, పై అధికారుల నుండి వచ్చే సమాచారాన్ని కచ్చితంగా తెలియజేస్తూ, సమన్వయంతో బాధ్యతగా పని చేయించాల్సిన అవసరం ఎంతైతే ఉందో, అదే విధంగా పనిచేయని సిబ్బందిపై అధికారులకు సమాచారం ఇవ్వాల్సిందగా కోరారు.



## వివాహ వేడుకలలో ఎరిక్సన్‌బాబు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: పెద్దారవీడు మండలం కలనూతల గ్రామంలో మాజీ ఎంపీటీసీ చిలక యేసేబు కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మరియు టీడీపీ కూటమి నాయకులు.



## పేద కుటుంబానికి బియ్యం పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత పాతనందయాపాలెంలోని ఒక నిరు పేద మహిళకు 10 కేజీలు బియ్యం అందజే శా రు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి (రిటైర్డ్ ఆర్మీ) షేక్ ఇబ్రహీం, జిలాని, బహదూర్ బాష,రియాజ్ బేగ్,షేక్ మహబూబ్ సుభాని పాల్గొన్నారు.



## దేశభక్తిని పెంపొందించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: హిందు సమాజంను ఏకం చేసి దేశభక్తిని పెంపొందించేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడిందని ఆర్ ఎస్ ఎస్ సంఘ్ బాపట్ల ఖండ కార్యవాహ బొమ్మిశెట్టి బాలాజీ అన్నారు.కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్ ఎస్ ఎస్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల కరపత్రంను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ వచ్చే ఆదివారం కర్లపాలెంలో విజయదశమి ఉత్సవం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఐలాండ్ సెంటర్ వరకు శోభాయాత్ర ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తునుగుంట్ల సుబ్బారావు, గాజుల శ్రీనివాసరావు,ఉప్పె నరసింహారావు, పెదమల్లు ఉదయచంద్రరావు,ముద్దుల వెంకటేశ్వర్లు, శేషు, చరణ్, శ్రీనివాసరావు, రావి సుభాష్ రెడ్డి,ఉపేంద్ర,ఉటుకూరి శ్రీనివాసరావు, ఏకసిరి నరసింహారావు,ఉప్పాల మురళి, ఆలపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు తనిఖీలు





కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పామూరు, కనిగిరిలో పరిసర ప్రాంతాలలో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో డాగ్ స్క్వాడ్ పేలుడు పదార్థాలు, గంజాయి కనుగొనేందుకు జాగిలం– చీతతో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. కనిగిరి పట్టణంలోని కార్ స్టాండ్, మంగళమాన్యం, దరువు, గార్లపేట ప్రాంతాలలో ఉన్న గంజాయి వ్యాపారుల అనుమానిత ఇళ్లలో, క్రాంతి, నవత ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో కూడా తనిఖీలు నిర్వహించారు. పామూరు, కనిగిరి బస్టాండ్ లోపల ప్రయాణీకుల బ్యాగులను, అనుమానం కలిగిన ప్రయాణికుల బ్యాగులను ఓపెన్ చేయించి చెక్ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన ప్రయాణికుల గుర్తింపు కార్డులపై ఉన్న చిరునామాలను పరిశీలించి వారి వివరాలను సేకరించారు. బస్టాండ్‌లోని పార్సిల్ సర్వీస్ సెంటర్‌లను తనిఖీ చేసిన పోలీసులు, నిబంధనలకు విరుద్ధంగా వచ్చే పార్సిళ్లను స్వీకరించవద్దని అక్కడి సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద పార్సిళ్లు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పటిష్టమైన భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ తనిఖీలలో పామూరు ఇన్స్పెక్టర్ భీమానాయక్, కనిగిరి ఇన్స్పెక్టర్ ఖాజావలి, పామూరు ఎస్సై కిషోర్, కనిగిరి ఎస్సై శ్రీరామ్, డాగ్ హ్యాండ్లర్ విద్య సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర 16వ మహాసభలను జయప్రదం చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 13,14,15 తేదీలలో అనంతపురంలో జరిగే ఐద్వా రాష్ట్ర 16వ మహాసభలను జయప్రదం చేయాలని కనిగిరి శాఖ నాయకులు షేక్ షమీల కోరారు. మహాసభలను పురస్కరించుకొని లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన శుక్రవారం కనిగిరి పట్టణంలోని సుందరయ్య కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలపై జరిగే దాడులు, అత్యాచారాలను అరికట్టేందుకు, మధ్య నిషేధం అమలు జరిగేలా సమాజ మార్పు కోసం పోరాటం ఐక్యంగా చేయాలని వారు పేర్కొన్నారు. సమాన హక్కుల సాధన కోసం, లింగ వివక్ష రూపుమాపేందుకు పాటుపడాలని కోరారు. మహిళల రక్షణ చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం విఫలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్తమ్మ, ఆదిలక్ష్మి, మల్లేశ్వరి, కృపమ్మ, లాల్ బీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల ఈకెవైసి పరిశీలించిన ఏపీఓ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని ఏపిఓ శ్రీనివాసనాయక్ అన్నారు. శుక్రవారం సిఎస్ పురం పంచాయతీ పరిధిలో ఉపాధి సిబ్బంది చేపడుతున్న ఈకెవైసి పురోగతి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రజలతో ఏపీఓ మాట్లాడుతూ నవంబరు నెల నుండి ఈకెవైసి చేయని కూలీలకు ఉపాధి పనికి హాజరు కావడానికి వీలులేదని అదేవిధంగా మండలంలో ఇప్పటివరకు కేవలం 40శాతం మంది మాత్రమే ఈకెవైసి చేయించుకున్నారని ప్రతిఒక్కరికి ఈకెవైసి తప్పనిసరి అని అన్నారు. ఏపీఓ శ్రీనివాసనాయక్, ఉపాధి సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

## యూరియా పంపిణీ చేసిన టిడిపి నాయకులు



సిఎస్ పురం,మేజర్ న్యూస్,,రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం రైతుసంక్షేమ ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల టిడిపి సీనియర్ నాయకులు ఏ.రామకృష్ణంరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పెదరాజు పాలెం రైతుసేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది పి.రమ్య అధ్వర్యంలో రైతులకు యూరియా, ఎరువులు టిడిపి నాయకులు పలువురు పంపిణీ చేశారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక దృష్టితో మండలానికి అవసరమైన యూరియాను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు కొందరు కావాలని దురుద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై నిందలు వేయడానికి రైతుల్లో అపోహలు సృష్టిస్తున్నారని మండలంలో రైతులకు కావలసినంత యూరియా అందుబాటులో ఉన్నట్లు రైతుసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు యూరియా అవసరమైన రైతులు రైతు సేవాకేంద్రాల్లో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని యూరియాపై అపోహలు నమ్మవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ.రామకృష్ణంరాజు, దనేంకుల మాలకొండయ్య, టి.సుబ్బారాయుడు, కె.నాగేశ్వరరావు, డి.నాగరాజు,దర్శివెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

బల్లికురవ మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికదినోత్సవం సందర్భంగా ఎంఈవో కె.రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ మీరాబీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గుడ్ టచ్–బాడ్ టచ్,మాదక ద్రవ్యాలు మరియు మత్తు పదార్థాల వల్లే దుష్ప్రభావాలు గురించి,నేటి సమాజంలో విద్య యొక్క అవశ్యకత గురించి చెడు పరివర్తనల పట్ల నేటి సమాజం ఆకర్షణ గురించి వివరించారు. బాలికలకు పలు సంస్కృతిక పోటీలు నిర్వహించారు. వాటిలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా పోటీలో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమస్థానం పి.మహా,ద్వితీయస్థానం వి.మోహిత గాయత్రి, తృతీయస్థానం బి.కావ్య విద్యార్థినులకు బహుమతి అందజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.డేవిడ్‌పాల్, ఇతర ఉపాధ్యాయులు, సచివాలయం మహిళపోలీస్ కెహేమలత, ఎన్ఎమ్ ఎమ్.ఆదిలక్ష్మి, అంగన్వాడీటీచర్లు ఎన్.శ్రీదేవి, కె.రాజకుమారి, కె.రాణి పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి హుస్సేన్‌రెడ్డి సేవలు ప్రశంసనీయం

**మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి**



పామూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్సీపీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్న వైఎస్ఆర్సిపి పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయం లో మండల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ హుస్సేన్‌రెడ్డి ఎప్పటికప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేస్తున్నారన్నారు. ఆయన తపన నాయకత్వం వల్ల పామూరు మండలంలో పార్టీ బలంగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డిని, మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, చల్లా సుబ్బారావు, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, వెలుతుర్ల తిరుపతిరెడ్డి, షేక్ రసూల్, చింతం రెడ్డి బాలి రెడ్డి, కోటపాటి రమణా రెడ్డి, వాకమల్ల కోటి రెడ్డి, తాతిరెడ్డి నరసారెడ్డి, పాలేటి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళా సమానత్వం కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా సమానత్వం కోసం సమరశీల ఉద్యమాలకు మహిళలంతా సిద్ధం కావాలని ఐద్వా ప్రకాశం జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు నిచ్చారు. స్థానిక గాంధీనగర్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం దగ్గర అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర 16వ మహాసభలను పురస్కరించుకొని జండా ఆవిష్కరణ జరిగింది. ఈజండాను ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే రాష్ట్రంలో 1938 లో కృష్ణాజిల్లాలో ఆంధ్ర మహిళా సంఘం ఏర్పడిందని తెలిపారు. అంతకు ముందే కనేకమంది సంఘసంస్కర్తలు, ప్రజాతంత్ర వాదులు నిర్వహించిన ఉద్యమాలతో మహిళలు వంటింటి నుండి బయటకు వచ్చి సనాతన సాంప్రదాయాలను రూపుమాపాలని, సమాన హక్కుల సాధన కోసం ఉద్యమించారని తెలిపారు. ఆఉద్యమాల స్ఫూర్తితో ఈనెల 13,14,15తేదీలలో అనంతపురంలో జరిగే మహాసభల్లో మహిళా సమానత్వం కోసం పోరాటాలు రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందుగా మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా నాయకురాలు బి. రాజ్యలక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర ఉపాధ్యక్షురాలు యస్.డి.అమీరున్నీస్సా, కె.నాగమణి, కోటమ్మ, పి.సుజాత, సరోజనమ్మ, యం.సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

## మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో మత్స్యకారులకు అవగాహన సదస్సు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: విశాఖ పట్నం రేంజ్ కోస్టల్ సెక్యూరిటీ పోలీసుల వారి ఉత్తర్వుల మేరకు రామాయపట్నం సిఐ శివన్నారాయణ అధ్యక్షతన రామాయపట్నం పరిధిలోని చాకిచర్ల,చిన్నపట్టపు పాలెం గ్రామంలో కమ్యూనిటీ ఆవేర్నెస్ కార్యక్రమం శుక్ర వారం నిర్వహించారు.సిఐ మాట్లాడుతూ సముద్ర తీర భద్రత మత్యకారుల సమస్యల గురించి చర్చించారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్ల ప్రాముఖ్యత వాటి సంరక్షణ,సముద్ర జీవులు,మత్స్య సంపదకు జరిగే నష్టాలు,వేటకు వెళ్లేట ప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. సముద్ర మార్గం ద్వారా టెర్రరిస్టులు ఉగ్రవాదుల వంటి అక్రమ రవాణా వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జర గకుండా నివారించడానికి మత్స్యకారులు మెరైన్ పోలీ సులకు ఎల్లప్పుడూ సహకరించాలని తెలిపారు.ఈ కా ర్యక్రమంలో ఎస్సై ఈశ్వరయ్య, రెవిన్యూ, మత్స్యశాఖ, అటవీశాఖ, సచివాలయ సిబ్బంది, గ్రామ కాపులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలపై విద్యార్థులకు అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: నేషనల్ పోస్టల్ వీక్ లో భాగంగా చీమకుర్తి పోస్ట్ ఆఫీస్ నందు శుక్రవారం నారాయణ ఈ–టెక్నో స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పోస్టల్ వ్యవస్థ లో ఉన్న పోస్ట్ కార్డులు, స్టాంపులు మరియు ఇతర సేవలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సబ్ పోస్ట్‌మాస్టర్ కాలే రామారావు, నారాయణ ఈ– టెక్నో స్కూల్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహ కార్యక్రమంలో జనసేన నేతలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణముకు చెందిన జనసేన నాయకులు కరీముల్లా కుమార్తె వివాహ కార్యక్రమములో బాపట్ల జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం చైర్మన్ మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్, కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల రూరల్ మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, బాపట్ల పట్టణ నాయకులు కారుమూరి అంజనేష్, పసుపులేటి మహేష్ , కొక్కిరాల రాజేంద్ర, నీలీ శివ బ్రహ్మం, కుంచాల శ్రీనివాస రెడ్డి,వాయల కిషోర్, దండుప్రోలు కిషోర్ పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు జీఎస్టీ 2.0 వరం: గొట్టిపాటి లక్ష్మి








దర్శి, మేజర్‌న్యూస్: సామాన్య ప్రజలకు జీఎస్టీ 2వరము అని, కేంద్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ ఏపీలో డబల్ బెనిఫిట్ సూపర్ సిక్స్ జీఎస్టి 2.0 అమలు చేసి సామాన్యులకు మేలు చేస్తున్న ప్రజా ప్రభుత్వమని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. దర్శి పట్టణంలో శుక్రవారం పొదిలి రోడ్డులో గల పి.జి.యన్. కాంప్లెక్స్ నందు సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పథకంపై అవగాహన సదస్సులో డాక్టర్ లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు మన రాష్ట్రాన్ని ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. పేదలకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులపై జీఎస్టి తగ్గించి కొనుగోలు శక్తి పెంచడం జరిగిందన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఆదావుతుందని వివరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు డిసిడిఓ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో కల్పన, దర్శి మున్సిపల్ ఎఈ శ్రీరామమూర్తి, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, మేదగం వెంకటేశ్వరరెడ్డి, కూరపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గం లోని వ్యాపారవేత్తలు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీ మౌత్‌ను కాపాడండంటూ ఎంపికి వినతి



బాపట్ల, మేజర్‌న్యూస్: కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈపూరుపాలెం కాలవ సి మౌత్ సముద్రంలో కలిసే ఒంపును పూడ్చివేసి మమ్ములను ఇబ్బందులు పెడుతున్నారని ఈపూరుపాలెం కాలవ మౌత్ పునరుద్ధరణ సాధన సమితి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను తన కార్యాలయంలో శుక్రవారం కలిసి వినత పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ మత్స్యకారులు ఈపూరు పాలెం కాలవ సీ మౌత్తును ఉపయోగించుకుంటూ పడవల ను ఆ కాలువలో పెట్టుకొని సముద్రంలో వేటకు వెళుతూ జీవనాన్ని సాగిస్తున్నామని, పకృతి విపత్తుల సమయంలో ఆ కాలువలో మా పడవలను సురక్షితంగా పెట్టుకొని భద్రం చేసుకునే వాళ్ళమని అటువంటి కాలువను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని 'ఎల్' షేప్ లో ఉన్న కాలువను నాశనం చేసి బండరాళ్లతో పూడ్చి వేసి నారు. దీనివల్ల పడవల రాకపోకలకు ఇబ్బందిగా ఉండట మే కాకుండా బోట్లు డామేజ్ అవుతున్నాయని వారు వివరించారు. ఈ విషయమై గతంలో 11 గ్రామాల మత్స్య కారులు ధర్నా చేయడానికి నిర్ణయించినప్పుడు అప్పటి కలెక్టర్ వెంకట మురళి మాకు న్యాయం చేస్తామని, ఏదైతే కాలవ పూడిసి వేశారో దానిని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. దీనిపైన స్పందించిన ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ వారికి న్యాయం జరిగేటట్లు చూస్తాన ని హామీ ఇచ్చారు. మత్స్యకారు లకు న్యాయం జరిగే విధంగా నేను చూస్తానని హామీ ఇచ్చారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధని రాష్ట్రంలో ప్రజా ఆరోగ్యానికి చంద్రబాబు నాయుడు పెద్ద పేట వెళ్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల వైద్యఖర్చుల నిమిత్తం అప్పుల పాలుకాకూడదన్న సీఎం చంద్రబాబు సంకల్పం మేరకు, గత 15 నెలలుగా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలుఅందచేస్తున్నట్లు ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని 98 మంది లబ్ధిదారులకు మంజూరైన 54,50,000 రూపాయల సీఎం ఆర్. ఎఫ్ చెక్కులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణీ చేశారు.దర్శి గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద దర్శి నియోజకవర్గంలోని 98 మంది లబ్ధిదారులకు మంజూరైన 54,50,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు దర్శి నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, మేదగం వెంకటేశ్వరరెడ్డి, కూరపాటి శ్రీనివాసరావు, మోడీ ఆంజనేయులు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, కాట్రాజు నాగరాజు, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు ఒక స్పందనదారుడిగా మారాలి



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి మద్దతుగా, దర్శి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిపిఆర్ కార్డియోపల్మోనరీ రిసిసిటేషన్ ప్రాణరక్షణ పోస్టర్ దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , టిడిపి యువ నాయకులు డాక్టర్. కడియాల లలిత్ సాగర్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వసంతపురం హరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ సిపిఆర్ అనేది గుండె కొట్టుకోవడం లేదా శ్వాస ఆగిపోయిన సమయంలో ఛాతీ కుదింపులు, కృత్రిమ శ్వాస ద్వారా రక్తప్రసరణను కొనసాగిస్తూ ప్రాణాలను కాపాడే అత్యవసర చికిత్సా ప్రక్రియఅని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతకు ప్రాణ రక్షణ నైపుణ్యాలను అందించడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన ఇవ్వగల సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, డీసీడీఓ సుధాకర్ రెడ్డి, దర్శి మండల ఎంపీడీఓ కల్పనా, దర్శి మున్సిపల్ ఎఈ శ్రీరామమూర్తి , దర్శిలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ప్రజలు ఉన్నారు.



## బికె ట్రస్సర్స్‌లో భారీ అగ్నిప్రమాదం



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కలికివాయి బిట్రగుంట సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న బికె ట్రస్సర్స్‌లో శుక్రవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనతో అప్రాంత ప్రజలు భయాందోళన చెందారు. యథా విధిగా ఫ్యాక్టరీ కార్యకలాపాలు గురువారం రాత్రి వరకు చేపట్టారు. అయితే శుక్రవారం తెల్లవారు ఝామున ఒక్కసారిగా ఫ్యాక్టరీ లోని ఎ, బి బ్లాక్ ల లో మంటలు ఎగసి పడడం తో ఫ్యాక్టరీ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాద సమాచారాన్ని అక్కడి సిబ్బంది పోలీస్, అగ్నిమాపక సిబ్బంది తో పాటు ఫ్యాక్టరీ యాజమాన్యానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు ఒంగోలు డి ఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ చావా హాజరత్తయ్య, జరుగుమల్లి, టంగుటూరు, సింగరాయకొండ ఎస్సై లు మహేంద్ర, నాగమల్లేశ్వర రావు,మహేంద్ర లు తమ సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు టంగుటూరు, కొండపి, కావలి, కందుకూరు ప్రాంతాలనుండి అగ్నిమాపక వాహనాల తో సిబ్బందిని రంగంలో దింపి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేపట్టారు. ఫ్యాక్టరీలో ఉన్న అగ్నిమాపక పరికరాలను ఉపయోగించి మంటలు ఆర్పేందుకు ఫ్యాక్టరీ సిబ్బంది చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అగ్ని ప్రమాదం జరిగిన తీరు, మంటలలో ఆహుతైన పరిసరాలను స్వయంగా పరిశీలించి, మంటలకు గల కారణాలను ఫ్యాక్టరీ యాజమాన్యం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు.

## బాపట్ల జిల్లా పురోభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పురోభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హెూం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో నడుస్తున్న ఆయా పథకాల అమలు తీరుపై దిశ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. దిశ కమిటీ ఛైర్మన్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 21 ప్రభుత్వ శాఖల పురోగతిపై సమీక్ష కొనసాగింది. పేదరిక నిర్మూలన, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పార్లమెంట్ సభ్యులు చెప్పారు. ప్రభుత్వ సేవలు ప్రజలందరికీ చేరవేయాలన్నారు. అధికారులు మంచి ఆలోచనలు, ఉన్నతమైన దర్పణంతో పని చేయాలన్నారు. మాతృ, శిశు మరణాలు, నిరక్షరాస్యత తొలగించాలన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాలపై శిక్షణలిచ్చి, వారి ఆసక్తి , సామర్థ్యం కొలది ఉపాధి చూపాలన్నారు. బాపట్లను రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దే బాధ్యత జిల్లా అధికారులపై ఉందన్నారు. ఇందుకొరకు జిల్లా యంత్రాంగం సమష్టిగా పనిచేయాలన్నారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు అధికారులందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.





పథకాల అమలు తీరులో పురోగతి కనిపించాలన్నారు. అధికారులంతా బాగా పనిచేసి రాష్ట్రంలో బాపట్ల జిల్లాను మూడో స్థానంలో నిలపాలన్నారు. అధికారులు సమగ్ర ప్రణాళికల రూపొందించుకొని ఆ దిశగా బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. జాతీయ రహదారి, పంట కాలువల వెంట విరివిగా మొక్కలు నాటాలన్నారు. పొలాల గట్లపై ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మండలంలో ప్రభుత్వ భూములు, గ్రామ కంఠ భూములను గుర్తించి అందులోనూ మొక్కలు నాటాలని సూచించారు. యంపి ల్యాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులు పూర్తి కాగానే యంపి ద్వారా ప్రారంభోత్సవాలు చేయించాలన్నారు. ప్రోటోకాల్ పక్కాగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, గుంటూరు జెడ్పి సీఈవో జ్యోతి బసు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఎమ్మెల్యే ఉగ్ర మార్గదర్శి

## డాక్టర్ ఉగ్రకు అభినందనలు తెలిపిన దారపనేని, బైరెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టిన నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి అన్నారు. పామూరు పట్టణానికి రూ. 2కోట్లు 80లక్షల సిమెంట్ రోడ్డు నిర్మాణ నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే ఉగ్రకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నెల్లూరు రోడ్డులోని మయూరి లాడ్జి దగ్గర నుండి బైపాస్ వరకు వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గమనించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఉగ్ర సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం ఆయన ప్రజా మనసును ఎంత బాగా అర్థం చేసుకున్నారో చూపిస్తోంది అని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పామూరు అభివృద్ధికి రూ. 5కోట్ల నిధులు తెచ్చి అనేక సిమెంట్ రోడ్ల పనులు పూర్తిచేసిన ఉగ్ర ఇప్పుడు మరోసారి పట్టణానికి రూ. 2. 80 కోట్ల నిధులు కేటాయించి ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేస్తున్నారన్నారు. పట్టణం అభివృద్ధి మార్గంలో పరుగులు పెడుతున్న దృశ్యం చూడగానే ఉగ్ర పేరు ముందుంటుందన్నారు. ప్రజా సమస్యలపై స్పందించే తీరు అభివృద్ధిపట్ల చూపుతున్న నిబద్ధత ఉగ్ర నాయకత్వాన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయి అన్నారు. పామూరు అభివృద్ధికి ఉగ్రే మార్గదర్శి అన్న నమ్మకం ప్రతి ఇంట్లో వినిపిస్తుందని దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి తెలిపారు.

# దేశం గర్వించదగ్గ సీఎం నారా చంద్రబాబు నాయుడు

## 15 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చంద్రబాబు జైత్రయాత్ర

## ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తి కాదు గొప్ప శక్తిఅని సామాన్యునిగా రాజకీయాల్లోకి వచ్చి సంక్షోభాలను ఎదుర్కొని ముందు చూపు అభివృద్ధి సంక్షేమాలను చిరునామాగా మార్చుకొని ముఖ్యమంత్రిగా 15 ఏళ్ళ జైత్ర యాత్ర చేసిన స్ఫూర్తి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు అని ఆయనకు హార్దిక శుభాకాంక్షలును దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. హైదరాబాదును సైబరాబాద్‌గా మార్చి, ఐటీ హబ్‌గా అభివృద్ధి చేశారు. హైటెక్ సిటీ, సైబర్ టవర్స్, జెనమ్ వాలీ, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు ఆయన విజన్ ఫలితం. మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, విప్రో, గూగుల్ వంటి దిగ్గజ కంపెనీలను ఆహ్వానించి యువతకు వేలాది ఉద్యోగాల అవకాశాలు కల్పించారని ఆమె అన్నారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజా భాగస్వామ్య అభివృద్ధి ప్రారంభించారు. ఇంకుడు గుంటలు ,వర్షాజల సేకరణ, మైక్రో ఇరిగేషన్ పద్ధతులు ప్రవేశపెట్టి నీటి యాజమాన్యంలో కొత్త దారులు చూపారు. రైతులకు రైతు బజార్‌లు, ఈ సేవ సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చి, వ్యవసాయ యాంత్రీకరణ, సాంకేతికతతో ముడివేశారన్నారు. పరిపాలనలో పారదర్శకత సాంకేతికతకు నాంది పలికారు. ఈ గవర్నెన్స్ రియల్ టైమ్ గవర్నెన్స్, సీఎం డాష్‌బోర్డ్ వంటి వ్యవస్థల ద్వారా ప్రతి శాఖపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేశారు. అధికారుల పనితీరుకు బాధ్యతను నిర్ధారించే విధానాలు అమలు చేశారని అన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో విశేష ప్రగతి సాధించారు. హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రణాళిక ఆయన కాలంలోనే ప్రారంభమైంది. అమరావతి రాజధాని నగర రూపకల్పనకు బ్లూప్రింట్ సిద్ధం చేశారు. రోడ్లు, విద్యుత్, నీటి సదుపాయాలు ప్రతి జిల్లాలో విస్తరించార అన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

# రెవెన్యూ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండటంతో పాటు రెవెన్యూ సమస్యలపై వచ్చే ఆర్జీలపై క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలన చేసి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపేలా రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసులతో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమావేశమై పిజిఆర్ఎస్, రెవెన్యూ సమస్యలు, మ్యుటేషన్లు, జిల్లాకు సంబంధించిన ఐవిఆర్ఎస్ కాల్స్ తదితర అంశాలపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. క్షేత్ర స్థాయిలో వచ్చిన వివిధ రెవెన్యూ సమస్యలను ఏ విధంగా పరిష్కారం చూపబడిందన్న విషయాలపై సమగ్రంగా డాక్యుమెంటేషన్ చేసి సంబంధిత మండల తహసిల్దార్లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించగా, వీటిపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులతో సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యలపై వచ్చే అర్జీల్లో సుమారు 70 నుండి 80 శాతం అర్జీలు రెవెన్యూ సంబంధిత అంశాలపై రావడం జరుగుచున్నదన్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సమస్యలపై వచ్చిన ఆర్జీల పరిష్కారంపై లేదా తిరస్కరించడంపై ప్రధానంగా ఐవిఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ జరుగుతోందని చెప్పారు. పరిష్కారం అయ్యే సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి కళావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, సత్యనారాయణ, శివరామిరెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిడి గౌసే బాషా, జిల్లాలోని అన్నీ మండల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# జిఎస్టీ తగ్గింపు ప్రజలకు పెద్ద ఉపశమనం

## కర్నూలు సభలో పాల్గొని ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుదాం: బిజెపి నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: జీఎస్టీ స్లాబుల్లో భారీ తగ్గింపులు చేసి ప్రజలకు పెద్ద ఉపశమనం కల్పించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 16న ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో కర్నూలులో మూడు లక్షల మందికి పైగా పాల్గొనేలా భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రధాని మోదీ తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తున్నారు. వారికి ఘనంగా స్వాగతం పలుకుదామన్నారు. మోదీ దేశ అభివృద్ధికి ప్రతినిత్యం కృషి చేస్తున్నారు. జీఎస్టీ స్లాబుల్లో తీసుకొచ్చిన ఈ మార్పులు సాధారణ ప్రజలకు, వ్యాపార వర్గాలకు, చిన్న మరియు మధ్య తరగతి వ్యాపారులకు భారీ ఊరట కలిగించాయి. ఈ జీఎస్టీ తగ్గింపులు ప్రజల దైనందిన జీవితంపై సానుకూల ప్రభావం చూపుతాయి. ఏలూరి. జీఎస్టీ తగ్గింపు వల్ల ముఖ్యంగా రోజువారీ అవసరాల వస్తువులు, చిన్న వ్యాపారాల ఉత్పత్తులు, సేవా రంగం ఫీజులు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, గృహోపకరణాలు వంటి వాటిపై ప్రభావం చూప నుంది. నూతన స్లాబ్ వ్యవస్థతో సామాన్య వినియోగ దారులపై పన్ను భారమూ తగ్గనుందని చెప్పారు. ఈ నేపథ్యంలో కర్నూలు సభలో పాల్గొని ప్రధాని మోదీకి మన కృతజ్ఞతలు తెలుపుదామన్నారు. అలాగే ఈ సభను విజయవంతం చేసి ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక సానుకూల సందేశం దేశానికి పంపుదామని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

# సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 37మంది బాధితులకు ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 37 మంది బాధితులకు 17 లక్షల 20 వేల 791 రూపాయలు విలువ చేసే సీఎం. రిలీఫ్ చెక్కులను స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పంపిణీ చేశారు. నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ చెక్కుల ద్వారా బాధితులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ఆదుకుంటున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో అధిక శాతం పేద వర్గాలకు ఈ సీఎం రిలీఫ్ చెక్కులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా సీఎంకు. ధన్యవాదాలు తెలిపారు. బాధితులు వీటిని సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్, బాపట్ల పార్లమెంటు టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు, మాజీ జడ్పిటిసి. తన్నీరు శ్రీనివాసరావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, టిడిపి నాయకులు ఆళ్ల అవినాష్, బొడ్డపాటి చంద్రశేఖర్, కూకట్ల శరత్ బాబు, నాగరాజు, పి. రాము, టి. శ్రీనివాస్ రెడ్డి, ఎం. రాంబాబు, ఆళ్ల రంగయ్య,, తదితరులు పాల్గొన్నారు.

# అండర్-19 జిల్లాస్థాయి వాలీబాల్ జట్లు ఎంపిక

## క్రీడలు శరీర దృఢత్వానికి మానసిక ఉల్లాసాని దోహదం


## చదువుతో పాటు క్రీడలు అవసరమే




చీరాల, మేజర్‌న్యూస్: బంగారు భవిష్యత్తు కు బాటలు వేసే ఏకైక ఆయుధం విద్య ఒక్కటేనని, జీవితం లో ఉన్నత స్థితికి చేరుకోవాలంటే విద్యతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ శీలం విద్యా సాగర్ అన్నారు. కళాశాల క్రీడా మైదానంలో ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం చింపారెడ్డి పర్వేక్షనలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్ 19 వాలీబాల్ జట్లు ఎంపిక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి జట్టులో స్థానం సంపాదించిన క్రీడాకారులు విజయం కోసం పట్టుదలతో కృషి చేయాలని, జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. చదువులో ప్రావీణ్యం లేకపోతే క్రీడలు ఉపయోగం లేదని, చదువుతో పాటు క్రీడలలో రానిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైనా క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీబీ హెచ్ కళాశాల పిడిలు బండ్ల బాపయ్య శెట్టి, సుబ్బారెడ్డి, విశ్రాంత పీడీలు విద్యాసాగర్, విజ్ఞాన్ కుమార్, కళాశాల సిబ్బంది షిపోరా, గారపాటి మంజుల, సుమ, చిన పాప, గాస్పర్, జాస్మిన్ గోల్డ్, మూకిరి షిలా, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# డాక్టర్ మహేశ్వరచారికి ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపీ ఎల్‌టి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం డాక్టర్ మహేశ్వరచారిని తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ చేసినందుకు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీహర్షిణీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు డాక్టర్ చారిని సన్మానించారు. ఏపిఎల్‌టి ప్రతి నిధులు డాక్టర్ నూకతోటి రవికుమార్, బ్రహ్మయ్య, సాయి రాజేష్ సాల్మన్, తాడువాయి శ్రీను, చిరంజీవి, రాజేష్, శ్రీనిధి ఒకేషనల్ కాలేజ్ కరస్పాండెంట్ విజయరత్నం, అడ్వకేట్ రామ్ సుబ్బారావు, వెంకటేశ్వర్లు, జాన్ సామ్యూల్ పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీరును అందిస్తాం

### - సమ్మర్ స్టోరేజ్ - 2ను పరిశీలించిన డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఎంఈ యేసయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు పరిశుభ్రమైన త్రాగు నీరు అందించేందుకు అవసరమైన అన్నీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఇంజనీరు యేసయ్య అన్నారు. శుక్రవారం నగర సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ -2ను పరిశీలించారు. పట్టణంలో త్రాగునీరు పైపులు లీకేజి ఉన్నచో ఉన్నచో వెంటనే వాటిని రిపేరు చేసి ప్రజలకు పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని డిఎంహెచ్‌వో ఎంఈను కోరారు. ప్రజలు కూడా సహకరించి ఎక్కడైన పైప్ లైన్లు లీకులు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఎలక్ట్రానిక్ వస్తువులపై ప్రజలకు జీఎస్టీ అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఎలక్ట్రానిక్ వస్తువుల పై ప్రజలకు జీఎస్టీ అవగాహన కార్యక్రమం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ వస్తువుల పై ప్రజలకు అవగాహన తెలుపుటకు పంచాయతీ కార్యాలయం నందు వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులను ఎగ్జిబిషన్ రూపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాణిజ్య పనుల అధికారితో పాటు, ఎంపీడీవో దేవసేనకుమారి మాట్లాడుతూ తగ్గించిన జీఎస్టీ వలన ఎలక్ట్రానిక్ వస్తువుల మీద ప్రజలకు ఏమేరా ఆదాయం వస్తుందో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంటి అవసరాలకు ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత, కార్యదర్శి బాబు, ఎలక్ట్రానిక్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వారోత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఒంగోలు నగరంలోని బాలాజీ నగర్ మునిసిపల్ హై స్కూల్ నందు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం జరిగింది. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో సర్వ శిక్ష అభియాన్ ప్రకాశం జిల్లా గాల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ హేమలత పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ సూచనల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థిని విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్య విలువను తెలిపేలా వారి మానసిక ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలి తద్వారా ఏకాగ్రతను ఎలా సాధించాలి ఏకాగ్రతతో కూడిన చదువు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎలా సాధించగలరో ఎలా చేదించగలరో అదేవిధంగా మానసిక ఆరోగ్య మంటే మంచి అలవాట్లతో కూడిన ప్రవర్తన అని విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. లేనిచో భావోద్వేగాలను నియంత్రించుకోలేక సమాజంలో విలువలతో కూడిన జీవితాన్ని పొందలేక అనేక ఇబ్బందులకు విద్యార్థిని విద్యార్థులు గురవుతారని ఎప్పుడైతే భావోద్వేగాలను నియంత్రించ కోలేరో అప్పుడు మానసిక స్థితి అనేక రకాల సమస్యలకు దారితీస్తుందని మానసిక నిపుణులు కరవది అనిల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ మున్సిపల్ హై స్కూల్ హెడ్ మిస్సెస్ లక్ష్మీ ప్రసన్న, తోటి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళల్లో ఆత్మవిశ్వాసం ఆర్థిక స్వావలంబనకు దోహదం






దర్శి, మేజర్‌న్యూస్: మహిళల్లో ఆత్మవిశ్వాసం వ్యాపార నైపుణ్యం ఆర్థిక స్వావ లంబనను పెంపొందించడానికి దోహదపడుతుందని కెవికే కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ అన్నారు. దర్శి మండలంలోని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో గ్రామీణ నిరుద్యోగ యువత, మహిళలకు రెసిన్ ఆర్ట్ పై వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీ నుండు 10 వరకు కె.వి.కె కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ జి.రమేష్ అధ్యర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ . ఈ శిక్షణ ద్వారా గ్రామీణ మహిళలు తమ సృజనాత్మకతను ఆచరణలో పెట్టి, కొత్త ఉపాధి మార్గాలను సృష్టించుకోగలుగుతారు. అదేవిధంగా, ఈ కార్యక్రమం మహిళల్లో ఆత్మవిశ్వాసం, వ్యాపార నైపుణ్యం, ఆర్థిక స్వావలంబనను పెంపొందించడాన్ని దోహదపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా కె.వి.కె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త టి.మానస మాట్లాడుతూ రెసిన్ ఆర్ట్ అనేది ఎపోక్సీ రెసిన్‌ను ఉపయోగించి కళాఖండాలు, ఇతర వస్తువులను సృష్టించే ఒక కళారూపమని, ఇది మన్నికైన, నిగనిగలాడే ఉపరితలాన్ని సృష్టిస్తుందని, దీనిని గృహాలంకరణ, ఆభరణాలు, అనేక ఇతర రకాల కళాఖండాల తయారీలో ఉపయోగిం చవచ్చునని. దీనితో మంచి ఉపాధి అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. రెసిన్ ఆర్ట్ ద్వారా జ్యువెలరీ, కీచైన్‌లు, కోస్టర్లు, నేమ్ ప్లేట్లు, హెూం డెకర్ వస్తువులు వంటి ఆకర్షణీయమైన, మార్కెట్లో అమ్మకానికి అనువైన ఉత్పత్తులను ఇంటి వద్దనే తయారు చేయవచ్చున న్నారు. రెసిన్ ఆర్ట్ ద్వారా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు అవి కళాకృతి అమ్మకం: మీరు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు లేదా స్థానిక మార్కెట్లలో మీ రెసిన్ కళాఖండాలను అమ్మవచ్చునన్నారు . అదేవిధంగా కస్టమ్ ఆర్డర్‌లు ద్వారా వ్యక్తులు లేదా వ్యాపారాల కోసం ప్రత్యేకమైన, వ్యక్తిగతీకరించిన రెసిన్ ఆర్ట్ పీస్‌లను సృష్టించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## డాగ్ స్క్వాడ్‌తో పామూరులో భద్రతా తనిఖీలు

### - బస్టాండ్, పార్సిల్ కేంద్రాలపై పోలీస్ దూకుడు
### - పేలుడు పదార్థాలు, గంజాయి కోసం ప్రతి బ్యాగ్, పార్సిల్ పరిశీలన
### సిఐ.ఎం. భీమా నాయక్, ఎస్సై టీ కిషోర్ బాబు నేతృత్వంలో తనిఖీలు



పామూరు, మేజర్ న్యూస్ : డాగ్ స్క్వాడ్ తో పామూరులో సిఐ.ఎం. భీమా నాయక్, ఎస్సై టీ కిషోర్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం భద్రతా తనిఖీలు బస్టాండ్, పార్సిల్ కేంద్రాలపై నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీసులు పామూరు పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ప్రతి బ్యాగ్, పార్సిల్ జాగ్రత్తగా పరిశీలించారు. పేలుడు పదార్థాలు, గంజాయి కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడ్డాయి. అనుమానాస్పద ప్రయాణికుల బ్యాగులను ఓపెన్ చేసి, గుర్తింపు కార్డుల ఆధారంగా వివరాలు సేకరించారు. బస్టాండ్ లోని పార్సిల్ సర్వీస్ సెంటర్ల సిబ్బందికి నిబంధనలకు విరుద్ధంగా వస్తువులు స్వీకరించరాదు అని స్పష్టం చేశారు. ఈ భద్రతా తనిఖీలలో సిఐ.ఎం. భీమా నాయక్, ఎస్సై టీ కిషోర్ బాబు, డాగ్ హ్యాండ్లర్ విద్య సాగర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసులోని నిందితునికి జీవిత ఖైదు, జరిమానా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : హత్య కేసులో జీవిత ఖైదు శిక్ష పడటంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అభినందించారు. 13.04.2023 రాత్రి 12.30 గంటల సమయంలో కొండపి మండలం, కొండపి గ్రామ పరిధిలోని మద్దులూరు రోడ్డులో ఉన్న ప్రభుత్వ వైన్ షాప్ నం.08032 వద్ద జరిగిన హత్య కేసులో నిందితుడికి సెషన్స్ జడ్జి టి.రాజా వెంకటాద్రి జీవిత ఖైదుతో పాటు రూ. 1,000 జరిమానా విధించారు. సంగన సుబ్బారెడ్డి (45), పోలిరెడ్డిపాలెం గ్రామం, కొండపి మండలం నివాసి. ఆయన కొండపిలో మద్దులూరు రోడ్డులో గల ప్రభుత్వ వైన్ షాప్ నం.08032 వద్ద నైట్ వాచ్‌మెన్‌గా పని చేసేవాడు. అదే మండలం ముక్కోడిపాలెం గ్రామానికి చెందిన కడియం హనుమంతరావు (80) అనే వ్యక్తి మద్యం అడుగగా, మద్యం ఇవ్వనందుకు వైన్ షాప్ వద్ద గొడవపడి, చంపేస్తా అని సవాలు చేస్తూ గడ్డపారతో దాడి చేసి హత్య చేశాడు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్టులో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడిపై నేరనిరూపణ చేసినందున 10.10.2025న సెషన్స్ జడ్జి టి రాజా వెంకటాద్రి జీవిత ఖైదుతో పాటు రూ 1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఎస్సై .రమణయ్య, అప్పటి సిఐలు ఎం.శ్రీనివాసరావు, పాండు రంగారావు, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఏ. శ్రీనివాసులు, కానిస్టేబుల్ ఎం.హరికృష్ణ, కొండేపి కోర్టు కానిస్టేబుల్ షేక్ జానీబాషాలనుజిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## మంత్రి అనగాని సారథ్యంలో మారుతున్న రూపురేఖలు

**మొదటి పేజీ తరువాయి** నడుంబిగించారు. ముఖ్యంగా గత వైకాపా ప్రభుత్వంలో అధ్వాన్నంగా మారిన రోడ్ల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. పలుమార్లు సీఎం చంద్రబాబు, ఆర్అండ్‌బి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని స్వయంగా కలిసి, రేపల్లె నియోజకవర్గంలో రోడ్ల సమస్యలపై వినతిపత్రాలు అందించి, నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నిధుల కోసం మంత్రి అనగాని చేసిన ప్రయత్నాలు ఫలించాయి. తాజాగా రేపల్లె - తుమ్మల గంగడిపాలెం డబుల్ లైన్ రోడ్ విస్తరణ, బలోపేతానికి కేంద్రప్రభుత్వం సిఆర్ఐఎఫ్ నిధుల కింద రూ. 49కోట్లు మంజూరు అయ్యాయి. దీంతో త్వరలోనే రేపల్లె - తుమ్మలగంగడిపాలెం రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను మంత్రి అనగాని చేతులమీదుగా ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అలాగే స్వాతంత్యానికి పూర్వం నుంచి అంటే 100 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని బండికాయలమోటు గ్రామ ప్రజల ఇబ్బందులను గమనించిన మంత్రి అనగాని రూ. 3.50 కోట్లు ఏఐఐబి గ్రాంట్ నుంచి నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం బండికాయలమోటు గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి. అలాగే మంత్రి అనగాని చొరవతో వందేళ్లగా సరైన రోడ్డుకు నోచుకోని పోటుమెరక గౌడపాలెం గ్రామానికి కోటి రూపాయల డీఎంఎఫ్ నిధులతో, నిజాంపట్నం మండలం పిల్లలవారిపాలెం గ్రామానికి నూతన రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తమ వందేళ్ల రోడ్డు కలసాకారం అవుతుండటంతో బండికాయలమోటు, పోటుమెరక గౌడపాలెం, పిల్లలవారి పాలెం గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా వీరంకివారిపాలెం - రాజోలు, రేపల్లె - నిజాంపట్నం రోడ్డు పనులు జరుగుతు న్నాయి. ఉప్పూడి రోడ్డు దాదాపు 75 శాతం పూర్తి అయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీరప్రాంతం రేపల్లె నియోజకవర్గంలో పల్లెపల్లెనా నిర్మితమవుతున్న బీటీ రోడ్లు, సీసీ రోడ్లతో గుంతల రోడ్ల కష్టాలు తీరుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి అంటే అనగాని.. అనగాని అంటే అభివృద్ధి రేపల్లె నియోజకవర్గ ప్రజానీకం ముక్తకంఠంతో నినదిస్తోంది.

## దీపావళి భద్రత, ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి** నివారణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాలు అధికంగా జరిగే సమయాలు, ప్రాంతాలను విశ్లేషించి తగిన చర్యలు చేపట్టాలని, ఎన్‌ఫోర్స్మెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఐజి జిల్లా ఎస్పీ పనితీరును అభినందించారు. ఈ సమావేశంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, సిఐలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ : 11వ తేది 33/11కెవి పి. నాయుడుపాలెం సబ్ స్టేషన్ వద్ద లైన్ వర్క్ జరుగును. కావున ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున పి.నాయుడు పాలెం సబ్ స్టేషన్ పరిధిలో పి.నాయుడుపాలెం, పాటిమీదపాలెం, బండ్లమూడి మంచికలపాడు, చీమలమర్రి, ఎర్రగుడిపాడు మరియు తొర్రగుడిపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని .విద్యుత్ శాఖ, చీమకుర్తి, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# సెయింట్ ఆన్స్‌లో డేటా స్ట్రక్చర్స్‌పై వర్క్‌షాపు





వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు డేటా స్ట్రక్చర్స్ అల్గోరిథంపై వర్క్ షాపును ప్రారంభించారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగము, లారా టెక్నాలజిస్(బెంగుళూరు) ఆధ్వ ర్యంలో శుక్రవారం నుండి బి.టెక్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు డేటా స్ట్రక్చర్స్ అల్గోరిథంపై వర్క్ షాపును 9 రోజుల పాటు నిర్వహిస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీశ్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును ప్రారంభిస్తూ సి.ఎస్.సి విభాగాధిపతి డా.పొగడదండ హరిణి మాట్లాడుతూ డేటా స్ట్రక్చర్స్ అల్గోరిథంపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి అన్నారు. ఈ ప్రోగ్రాంలో నాలెడ్జి ఉన్నవారికి ప్రముఖ కంపెనీలలో అధిక ప్యాకేజిలో ఉద్యోగాలు పొందే అవకాసం ఉందన్నారు. ఈ డేటా స్ట్రక్చర్స్ అల్గోరిథం జావా, పైథాన్ వంటి రెండు ప్రోగ్రాంలలో ఉపయోగపడు తుందన్నారు. లారా టెక్నాలజిస్ బెంగుళూరు నుండి విచ్చేసిన రమేష్ రెడ్డి విద్యార్థులకు డేటా స్ట్రక్చర్స్ అల్గోరిథంపై అవగాహన కల్పించి వాటిపై విద్యార్థులచే ప్రోగ్రామ్స్ చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డా సి. సుబ్బారావు, డైరక్టర్ (అక్రిడిటేషన్స్, ఆర్ అండ్ డి) ఆర్.రమణమూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్‌గా టి.శేష సాయి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు.



## పంచాయతీ కార్యదర్శి సేవలు మరువలేం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తూమాడు గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి షేక్ జబీనా సేవలు మరువలేవని ఆ గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సచివాలయంలో బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి జబినకు సన్మానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ మాట్లాడుతూ ఇక్కడ తుమ్మాడు పంచాయతీ కార్యదర్శిగా జబిన సేవలు ఆ గ్రామంలో మరువలేమని సచివాలయం సిబ్బందితో కలిసి మెలిసి పనిచేసే వ్యక్తి జబిన అంటూ మరోసారి గుర్తు చేశారు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెల్లవారుజామున ఆరు గంటల నుంచి సచివాలయ సిబ్బంది అందర్నీ పిలిపించి వారితో పాటు ఆమె కూడా పెన్షన్ పంపిణీ చాకచక్కంగా పనిచేసే గ్రామంలో ప్రజల్లో మనలను పొందారన్నారు. అయితే ఇటీవల జరిగిన ప్రమోషన్ లో కొత్తపట్నం మండలం అల్లూరు సచివాలయంనకు బదిలీపై వెళ్లడం జరిగింది అన్నారు. ఎక్కడ పని చేసిన జబిన మంచి పేరు ప్రతిష్టలు పొందాలని ఆకర్షించారు. అనంతరం ఘనంగా సచివాల సిబ్బంది శాలువతో సత్కరించారు.



## జంగం జోసఫ్ చార్లెస్ మృతి పార్టీకి తీరని లోటు: అశోక్‌బాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పార్టీ సీనియర్ నాయకులు జోసఫ్ చార్లెస్ మృతి తీరని లోటనీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ బాబు అన్నారు. మండల పరిధిలోని పల్లికోన గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం జోసఫ్ చార్లెస్ అనారోగ్యంతో చనిపోయారు.శుక్రవారం ఆయన భౌతిక కయానికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు జంగం జోసఫ్ చార్లెస్ పార్థివ దేహాన్ని సంద ర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.చార్లెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.అశోక్ బాబుతో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ వాలంటీర్లకు ప్రథమ చికిత్సపై అవగాహన




రేపల్లె, మేజర్‌న్యూస్: రెడ్ క్రాస్ వాలంటీర్లకు ప్రథమ చికిత్స సి.పి.ఆర్ పైన అవగాహన కావాలని ఏబీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక శ్రీ ఏ బి ఆర్ కళాశాల, రేపల్లె లో ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్ శిక్షణ తరగతులలో భాగంగా సి పి ఆర్ పై వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ వాలంటీర్లు సేవా భావాన్ని కల్గి ఉండాలని పేర్కొన్నారు. రేపల్లె రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా. వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ ఫస్ట్ -ఎయిడ్ పైన ప్రతి ఒక్క వాలంటీర్ తర్ఫీదు పొందాలని వాలంటీర్లని అభ్యర్థించారు. ఫస్ట్ -ఎయిడ్ కి సంబంధించిన పరికరాలను ప్రయోగత్మకంగా వివరించి, నేర్పే వైద్యులను గుంటూరు నుండి ఆహ్వానించి ఈ శిబిరాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు చురుకుగా పాల్గొని ప్రయోగత్మకమైన నైపుణ్యమును నేర్చుకొన్నారు. ఈ కార్యక్రమంను ఏర్పాటు చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. సి రవి చంద్ర కుమార్ ను డా. వసంతం వీర రాఘవయ్య ను వాలంటీర్లు అభినందించారు. ఇకపై ఇంత మంచి కార్యక్రమాలను భవిష్యత్ లో మాకొరకు ఎన్నో నిర్వహించాలని కోఆర్డినేటర్ డా. ఎమ్. బుజ్జిబాబుని కోరారు.



## వాలీబాల్ పోటీల్లో హైస్కూల్ విద్యార్థినుల ప్రతిభ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం దేశాయిపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీలు ఈనెల 8వ తేదీ బుధవారం మార్టూరు మండలం కులలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించబడిన "69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" చీరాల డివిజన్ స్థాయి అండర్- 14, అండర్ -17 వాలీబాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి, రెండింటిలోనూ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.విజయలక్ష్మి విద్యార్థినీలను, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్.శివయ్యను అభినందించారు. పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు విద్యార్థునులను ప్రత్యేకంగా అభినందించారు.



## వ్యాచరచన పోటీలలో ప్రతిభాకనబరచిన ఏంజల్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా విద్యాశాఖ నిర్వహించి న వ్యాసరచన పోటీలలో మా పాఠశాల విద్యార్థి యారం ఏంజెల్ ప్రతిభకనబరచి తృతీయ స్థానాన్ని పొందిందని పెదగొల్లపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.సుభాషి ణి తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ వాసుదేవ వినోద్ కుమార్, ఎంపీ తన్నీటి. కృష్ణ ప్రసాద్ గార్ల చేతుల మీదు గా ఏంజెల్ సర్టిఫికెట్ , 2000 రూపాయల నగదు, పుస్తకా లను బహుమతిగా అందుకొందన్నారు. విద్యార్థిని ఏంజెల్ ను ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, విద్యాశాఖాధికారి విజ యశ్రీ,మాజీ గ్రామసర్పంచ్ బొమ్మనబోయిన సాంబ య్య, పాఠశాల ఉపాధ్యాయులు దత్ ,వెంకటేష్ ,మల్లికా ర్జునరెడ్డి బాపూజీ శ్రీనివాసరావు నాగరాజు, ఆదంబీ అభినందించారు.

## బోధనేతర పనులపై మినహాయింపు ఇవ్వాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని అదేవిధంగా 10వతేది నుండి బోధనేతర పనులు విద్యాశక్తి కార్యక్రమాలు బహిష్కరిస్తున్నామని తెలుపుతూ మండల ఫ్యాప్టో నాయకులు శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రం యంఐయస్ కోఆర్డినేటర్ దీప్తికి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ విద్యారంగంలో భోదనేతర పనుల వలన విద్యార్థులకు సకాలంలో విద్యను బోధించలేక పోతున్నట్లు పలుదఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఈనెల 7వతేది విజయవాడలో జరిగిన ఫ్యాప్టో ధర్నాలో రాష్ట్రనాయకులు కమిటీ నిర్ణయం మేరకు బోధనేతర పనులు బహిష్కరిస్తున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం మధ్యాహ్న భోజనం పరిశీలించడం విద్యార్థుల హాజరు విద్యాభివృద్ధికి కృషిచేయడం తప్ప మిగతా భోదనేతర పనులైన గూగుల్ షీట్స్ నింపడం విద్యాశక్తి, జిఎస్టీ అవగాహన తదితర పనులను చేపట్టకుండా బహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో నాయకులు అన్నారు. కార్యక్రమంలో వి.సాంబ శివరావు, షేక్ నాయబ్ రసూల్, తోట శ్రీనివా సులు, జె.యస్. ఆనంద్ బాబు, యన్.వెంకట రామయ్య, డి.సుబ్బారాయుడు, కె.చెన్నయ్య, యన్.గాంధీ, ఐ.కొండయ్య, జి.లక్ష్మీనారాయణ, కె.వెంకటే శ్వర్లు, అహ్మద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్ ఎక్స్పో జిఎస్టీ తగ్గింపుపై అవగాహన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎలక్ట్రానిక్ ఎక్స్పో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించినట్టు ఎంపీడీవో ఎంపీ రమణమూర్తి పేర్కొన్నారు. జిఎస్టి రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై తగ్గింపు ప్రభుత్వం కల్పించడం జరిగిందని వాటిని మధ్యతరగతి ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం పలుచుకోవాలన్నారు. ఈ ఎలక్ట్రికల్ వాహనాలను జీఎస్టీ తగ్గింపు వల్ల ఎంతో ప్రజలకు మేలు చేస్తుందని మరోసారి గుర్తు చేశారు.

## పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని పరిశుభ్రత విధానంలో లోపాలుంటే తగిన చర్యలు తప్పవని ఎంపీడీవో బాబురావు అన్నారు. శుక్రవారం బాపట్ల మండలంలోని ఈతర గ్రామంలో పారిశుద్ధ పనులు ఎంపీడీవో దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ వర్షాలు పడుతున్న సమయాలలో గ్రామాలలో కార్యదర్శులు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంపీడీవో, సెక్రటరీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలికల అభివృద్ధే సమాజ అభివృద్ధి: సూపర్వైజర్



చుండూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూ స్: బాలికలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని చుండూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. శుక్రవారం యడ్లపల్లి హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష సామాజిక ఆర్థిక విద్య ఆరోగ్య సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించడం వాటి పరిష్కారానికి ప్రేరేపించటం ఈ బాలికల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అన్నారు. బాలికల దినోత్సవం ద్వారా సమానత్వం హక్కుల పరిరక్షణ సాధికారత అనే అంశాలను ప్రోత్సహించటం లక్ష్యంగా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచంలో 130 దేశాల్లో బాలికల దినోత్సవం స్వచ్ఛంద సంస్థలు విద్యాసంస్థలు పాటిస్తూ బాలికల హక్కులు సాధికారత సమానత్వం పై అవగా హన కల్పించడానికి వేదికగా ఉపయోగపడు తుందన్నారు. అనంతరం వ్యాస రచన పోటీలను లలో గెలుపొందిన బాలికలకు సూపర్వైజర్ శకుంతల, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు బహుమతులను అందించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మహాలక్ష్మి, శాంతకుమారిభ్రమ రాంబ, శివపార్వతి చెంచులక్ష్మి,బాలికలు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై కె.మాధవరావు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టు కంభం రోడ్డు నందు శుక్రవారం వాహనాలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం ప్రాణమస్తుమని వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు హెల్మెట్ ధారణ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బి రోడ్డు డబల్ రోడ్డు చేస్తున్నందువల్ల డ్రైవర్లు గమనించి వాహనాలు నడపాలని తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిని పరిశీలించి ఈ చలానా నిర్వహించారు. కార్యక్రమంలో వాహనదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా దామచర్ల వెంకటకృష్ణారావు జన్మదిన వేడుకలు

**స్వగ్రామం తూర్పునాయుడుపాలెంలో సంబరాలు**

**కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసిన పెద్దాయన**

**తండ్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జనార్ధన్, కుటుంబ సభ్యులు**

**వల్లూరమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర, ప్రముఖులు**


టంగుటూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు తండ్రి దామచర్ల వెంకటకృష్ణారావు జన్మదిన వేడుకలు మండలంలోని తూర్పునాయుడుపాలెంలోని స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దామచర్ల వెంకటకృష్ణారావు ఆయన సతీమణి రత్నమ్మ, కుమారులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దామచర్ల శ్రీమన్నారాయణ, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కుటుంబ సభ్యుల మధ్య వెంకట కృష్ణారావు బర్తడే కేక్ కట్ చేశారు. వెంకట కృష్ణారావు పెద్ద కుమారులు దామచర్ల జనార్ధన్, చిన్న కుమారుడు డాక్టర్ శ్రీమన్నారాయణ ఇరువురు కుమారులు నాన్నకు ప్రేమతో వెంకట కృష్ణారావుకు కేకు తినిపించారు. వెంకట కృష్ణారావు భార్య రత్నమ్మ కృష్ణారావుకు కేకు తినిపించారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పెదనాన్నకు కేకు తినిపించారు. దామచర్ల జనార్ధన్ సతీమణి నాగసత్యలత, కుమార్తె లక్ష్మి వెంకటకృష్ణారావుకు కేకు తినిపించారు. కుటుంబ సభ్యులు వెంకటకృష్ణారావు, రత్నమ్మ దంపతులకు పూలమాలవేసి వారి ఆశీర్వాదములు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజగర్ల వెంకట్రావు, మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు నగర టిడిపి అధ్యక్షులు బండారు మదన్, పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. తొలుత మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న వల్లూరమ్మ దేవాలయంలో దామచర్ల వెంకట కృష్ణారావు, రత్నమ్మ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు కలసి వల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దీవెనలను పొందుకున్నారు.




# ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలి

**ఏఎంఆర్ సంస్థకి ఇచ్చిన రాయల్టీ వసూళ్ళ చేసే అనుమతులను రద్దు చేయాలి**

**బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కి జిల్లా పార్టీ నేతలు వినతి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాదవ్‌కు ఆ పార్టీ ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరావు కోరారు. జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావుతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 2500 గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీల యజమానులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి గత పది రోజులుగా గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీ యజమానులు చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని, పనులు కోల్పోయిన 90000 వేలమంది కార్మికుల ఉపాధిని కాపాడాలని, వివిధ రాష్ట్రల నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రాయల్టీ వసూలు ప్రభుత్వమే చేయాలని, ఏఎంఆర్ సంస్థకి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని, ప్రభుత్వం పెంచిన రూ 8000 వేల రాయల్టీని తగ్గించి గ్రానైట్ పరిశ్రమలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గ్రానైట్ మైనింగ్ రాయల్టీ వసూలు ప్రైవేట్ సంస్థ అయిన ఏఎంఆర్‌కి అప్పగించడం సరికాదని సూచించారు. రాష్ట్ర అధ్యక్షుని కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహం, పుత్తూరి శ్రీనివాసరావు, గుద్దంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మండల టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం మండలంలోని కొండ్రాజుపల్లె గ్రామంలో టిడిపి నాయకులు మల్లేనాగార్జున కుమార్తె వివాహవేడుకలు అదేవిధంగా మండలంలోని కె.అగ్రహారం టిడిపి అధ్యక్షుడు యడవల్లి సుబ్బయ్య మనవరాలు వివాహం సందర్భంగా జరిగిన వేడుకల్లో మండల టిడిపి నాయకులు పలువురు పాల్గొని పెండ్లికుమార్తెలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పిఏసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, పునుగుపాటి రవికుమార్, కోనంగి వెంకటకొండయ్య, బత్తుల వెంకటాద్రి, ఓంశివయ్య, లక్ష్మయ్య, భూషణం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రకాశం భవనంలో కార్యాలయాలను పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు




ఒంగోలు, మేజర్‌న్యూస్ :
జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ప్రకాశం భవనంలోని వివిధ విభాగాలను శుక్రవారం క్షుణ్ణంగా పరిశీలించారు. పి.జి.ఆర్.ఎస్, ఆడిట్ టీము, సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ విభాగం పనిచేస్తున్న కార్యాలయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ బి. చిన ఓబులేసులతో కలిసి తనిఖీ చేశారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం ఉన్న సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆర్టిజిఎస్ మాదిరిగా కలెక్టరేట్‌లోనూ సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అనువైన గది కోసం పరిశీలించారు. వీరి వెంట కలెక్టరేట్లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్లపాలెం మండలంలోని వివిధ పాఠశాలల ఆటల పోటీలలో ప్రతిభకనబరచిన బాలికలకు బహుమతులు అందజేశారు.పౌష్టికాహారంను ప్రదర్శించి గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యరం వనజ, తహశీల్దార్ షాకిర్ పాషా,ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, సీడీపీఓ లక్ష్మీపార్వతి, మండల విద్యాశాఖాధికారి విజయశ్రీ,ప్రధానోపాధ్యాయులు పి.విజయభాస్కర్ రెడ్డి సర్పంచ్ నక్కా లలిత కుమారి,కార్యదర్శి సునీత,ఐసీడీస్ సూపర్వైజర్స్ నాగమల్లేశ్వరి,శేషుకుమారి, సౌజన్య అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13న మార్కాపురంలో తాత్కాలిక వాయిదా

ఒంగోలు, మేజర్‌న్యూస్: మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఈనెల 13న జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలికంగా వాయిదా వేసినట్టు జిల్లా రెవెన్యూ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని, కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# భవితలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇచ్చిన పిలుపుమేరకు రేపల్లె మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి వెన్నెల ఆదేశాల మేరకు శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గల భవిత ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పునరావాస కేంద్రంలో మానసిక అంగవైకల్యం కలిగిన విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్, ఆలా మోషే, ఆర్ శ్రీనివాసరావులు మానసిక అంగవైకల్యం కలిగిన చిన్నారుల ను అభినందిస్తూ భవిత కేంద్రం నందు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా మనస్తత్వవేత్త ఆలా మోషే మాట్లాడుతూ కోవిడ్ 19 తర్వాత, ప్రకృతి వైపరీత్యాలు, సంఘర్షణలు మరియు ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులు వంటి సంక్షోభాలు మానసిక క్షోభకు కారణమవుతాయి, ప్రతి ఐదుగురిలో ఒకరు మానసిక ఆరోగ్య పరిస్థితిని ఎదుర్కొంటున్నారని, అటువంటి సంక్షోభాల సమ యంలో వ్యక్తుల మానసిక శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడం, శారీరకంగా చురుకుగా ఉండటం దిన చర్యలను అనుసరించడం, కుటుంబం లేదా ఆరోగ్య నిపుణుల నుండి మద్దతు, మానసికంగా కృంగిన వారికి కుటుంబ పక్షాన మనోధైర్యాన్ని కలిగించాలని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో రేపల్లె సీనియర్ సివి ల్ జడ్జి కోర్టు అధికారి ఆచారి పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ వై కిషోర్ బాబు భవిత స్కూల్ ప్రిన్సి పాల్ అనురాధ, ఉపాధ్యాయులు సుకన్య, సిబ్బంది పాల్గొన్నారు.



## సూపర్ జిఎస్టీతో ప్రజలకు మేలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు ఉపయో గపడే అన్ని రకాల వస్తువులపై జిఎస్టి తగ్గించడం శుభపరి ణామమని జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ కోటేశ్వ రావు అన్నారు. ముండ్లమూరులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్స్ సేల్ ఎగ్జిబిషన్లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అవగాహనతో తగ్గిన జిఎస్టితో ధరల వ్యత్యాసాలు చూసుకొని కొనుగోలు చేసుకోవాలని అందుకు వ్యాపారాలు కూడా తగ్గిన జిఎస్టి ప్రకారం అమ్మకాలు జరపాలని ఆయ న కోరారు. కార్యక్రమంలో ఒంగోలు సర్కిల్ జిఎస్టి డిప్యూ టీ కమిషనర్ కే.సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ రెహమాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ 70వ దమ్మ దీక్ష దిన వేడుకలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బౌద్ధ దీక్ష చేపట్టిన అక్టోబర్ 14న భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం వద్ద 70 వ దమ్మ దీక్షా దిన వేడుకలను నిర్వహించనున్నట్లు ది ఆది ఆంధ్ర నవ బుద్ధిస్ట్ సొసైటీ కార్యదర్శి, న్యాయవాది దోవా రమేష్ రాంజీ తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం భట్టిప్రోలు బౌద్ధ స్తూపం వద్ద సంబంధిత కరపత్రాలను సొసైటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ 1956 అక్టోబర్ 14న నాగపూర్ వేదికగా షుమారు ఆరున్నర లక్షల మంది దళితులు అంబేద్కర్ తో కలిసి బౌద్ధాన్ని స్వీకరించారని, నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా బౌద్ధ దమ్మ దీక్ష వేడుకలను దళిత బుద్ధిష్ట సంఘాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. 14వ తేదీ నిర్వహిస్తున్న వేడుకలకు ప్రముఖ బుద్ధ రచయితలు కవులు బుర్ర గోవర్ధన్ భీమ్రేడ్ కంచర్ల శేషు కుమార్,బొనిగల రామారావు,తంగిరాల సోనీ,పూలే అంబేద్కర్ వాదులు అతిథులుగా పాల్గొనుచున్నందున ప్రతి ఒక్కరు దమ్మ దీక్ష వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు పర్రె కోటయ్య సభ్యులు చల్లపల్లి కోటేశ్వరరావు,ధోనెపాటి ప్రసాద్, చేబ్రోలు జాకబ్,పేర్లి మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా విక్రయిదారులకు అనుమతులు తప్పనిసరి



దర్శి, మేజర్‌న్యూస్: బాణాసంచా విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని దర్శి సీఐ వై.రామారావు కోరారు. దీపావళి పండుగ సందర్భంగా దర్శి టౌన్ చౌటపాలెం రోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీ తిరుమల ఏజెన్సీస్ బాణాసంచా దుకాణాన్ని దర్శి సిఐ వై.రామారావు తనిఖీ చేశారు. దర్శి పట్టణంలోని చౌట పాలెం రోడ్డులో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తిరుముల ఏజెన్సీస్ బాణాసంచా దుకాణాన్ని దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.రామారావు తనిఖీ చేసి షాపు నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది. రానున్న దీపావళి సందర్భంగా బాణా సంచా కొనుగోలు కోసం ప్రజలు ఈ షాపుకు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కావున షాపు నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా షాపు దగ్గర చుట్టు పక్కల అవసరమైన మేరకు డ్రమ్ములలో నీరు ఇసుక అలాగే ఫైర్ ఎస్టింగ్విషర్ అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే దుకాణం పరిసర ప్రాంతాల్లో సరిపడా లైటింగ్ను, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని నిర్వహకులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాన్ని నిర్వహించడం ఎలా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ రామారావు హెచ్చరించారు.

## సహజ విపత్తులపై అవగాహన



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మానవుని జీవన విధానములో మార్పుల వలన వాతావరణంలో ఋతువులను బట్టి కాకుండా పెను మార్పులు సంభవిస్తున్నాయి గనుక మన జీవన విధానం మారాలని కోఆర్డినేటర్లు వి భగవాన్ దాస్,యన్ శ్రీలత తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం లోని పెసర్లంక,పెదలంక,గుంటూరు గూడెం గ్రామాలలో టదళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్సి)ఆధ్వ ర్యంలో వాతావరణ మార్పులు మరియు సహజ విపత్తులపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఏరియా కోఆర్డినేటర్లు వి భగవాన్ దాస్,యన్ శ్రీ లత మాట్లాడుతూ ఇటీవల లంక గ్రామాల చుట్టూ పొలాల్లో వరద నీరు వచ్చి చేరిన నేపథ్యంలో ఈ వరద నీరు వలన గ్రామాలలో అనా రోగ్యాలు ప్రబ లడానికి అవకాశం ఉన్నందున ఇళ్ల చుట్టుప్రక్కల నీరు నిలవ లేకుండా చూసుకోవాలని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే కొద్ది రోజులపాటు తాగే అలవాటు చేసుకోవాలని ఇంటి లోపల ఆరుబయట శుభ్రత పాటించాలని తెలిపారు. మానవుని జీవన విధానంలో మార్పుల వలన వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయన్నారు. ప్రకృతి విపత్తుల వలన ఉపాధి కోల్పోయి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఉంటాయని దానికి తగిన విధంగా ప్రణాళిక చేసుకొని జీవించాలని సూచించారు కార్యక్రమంలో డిబిఆర్సి ప్రతినిధులు ఆనంద్, మహిళలు పాల్గొన్నారు.

## తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో విధుల నుంచి తొలగించిన సూపర్వైజర్ ను, క్లీనింగ్, స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరిలోని కార్మిక లేబర్ డిపార్ట్మెంట్ కార్యాలయంలోని లేబర్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సర కాలంగా గ్యారేజ్‌లో స్వీపర్, క్లీనింగ్ విభాగంలో పనులు నిర్వర్తిస్తున్నామని తెలియజేశారు. అధికారులు వారం క్రితం ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా విధుల నుంచి తొలగించారన్నారు. డిపో మేనేజర్ వద్దకు వెళ్లి మమ్మల్ని ఎందుకు విధుల నుంచి తొలగించారని వివరణ కోరగా ఎటువంటి సమాధానం ఇవ్వలేదని లేబర్ కమిషనర్ కు తెలిపారు. వెంటనే మమ్మల్ని అధికారులు తిరిగి వీధిలోకి తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని లేబర్ డిపార్ట్మెంట్ కమిష నర్ను కోరారు. లేదంటే ఏఐటియుసి ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయ కులు గుజ్జుల బాలిరెడ్డి, ఖాసిం పీరా, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, బాధితులు సిహెచ్ సుబ్బారావు, అచ్చుమ్మ, సలమ్మ, పద్మ, కుమారి, శైలజ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## క్రీడలలో ప్రతిభాకనబరచిన విద్యార్థులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం గణపవరం హైస్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఎస్జీయఫ్ డివిజన్ స్థాయి స్కూలు పోటీలు జడ్పి స్కూల్ ఉల్లిపాలెంలో కబడ్డీ, చెస్ ఆటల పోటీలు నిర్వ హించారు. అండర్-17 చేస్ విభాగంలో ఏ.నాగజ్యోతి జిల్లా స్థాయికి ఎంపికయ్యింద న్నారు. జడ్పి హైస్కూల్ ఐలవరం జరిగినలో యోగా పోటీలలో అండర్-14 లో ఏ.జగన్ మోహన్ రెడ్డి, ఏ.కళ్యాణి,అండర్-17 బాలురులో ఎం. విజయకార్తక్, ఎస్ వి తనూజ్ రెడ్డి సి హెచ్ రూపేష్ కుమార్ బాలికల విభాగంలో బాలకృష్ణ వేణి ,వి.భవిష్య వీరంతాఎంపిక అయ్యారు. అదే విధంగా జిల్లా స్టాయికి,అదే విధంగా బీచ్ వాలీ బాల్ కు సి హెచ్ రిచర్డ్ సన్ రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాడు.వీరందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు ,వ్యాయామ ఉపాధ్యాయులు, ఊపాధ్యాయులు అభినదించారు.



## హజ్ యాత్రకు పంపేందుకు సహకారం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న హాబీబుల్లా మస్జిద్‌లో గత 15 సంవత్సరాలుగా పేష్మామంగా సేవలందిస్తున్న షేక్ హుస్సేన్ అహ్మద్‌ను హజ్ యాత్రకు పంపేందుకు గ్రామానికి చెందిన ఆలీ-అక్తరున్నీస్సా దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారులు ప్రముఖ వ్యాపారవేత్త, అవార్డుల గ్రహీత షేక్ రహంతుల్లా, షేక్ మునీర్ లు ముందుకొచ్చారు. హజ్ యాత్రకు సంబంధించిన అన్ని ఖర్చులను వారే భరించి సహకారం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మస్జిద్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు షేక్ రహంతుల్లా, షేక్ మునీర్‌ల దాతృత్వాన్ని ప్రశంసిస్తూ, వారి కుటుంబానికి అల్లాహ్ మరింత ఆశీర్వాదం ప్రసాదించాలని ఆకాంక్షించారు. హజ్ యాత్ర అనే పవిత్రమైన ప్రయాణానికి ఎవరో ఒకరికి సహాయం చేయడం గొప్ప పుణ్యకార్యమని కొనియాడారు. షేక్ రహంతుల్లా, షేక్ మునీర్ మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు జీవితంలో ఎల్లప్పుడూ సేవా మానవతా మార్గాన్ని అనుసరించేవారని, వారి జ్ఞాపకార్థంగా ఈ సదుద్దేశంతో ముందుకొచ్చామన్నారు. హజ్ యాత్ర సఫలమై, సమాజానికి శాంతి, ఐకమత్యం చేకూరాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నాం మని వారన్నారు. ఈ సందర్భంగా హజ్ యాత్రకు పయనమవుతున్న పేష్మామంగా షేక్ హుస్సేన్ అహ్మద్‌కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఖాజా, అహమ్మాద్, మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సమస్యపై అవగాహన ర్యాలీ

బాపట్ల, మేజర్‌న్యూస్: భాష్యం స్కూల్ విద్యార్థులు పట్టణంలో ట్రాఫిక్ అవగాహనపై ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఒకప్పుడు చిన్న పట్టణంగా ఉన్న బాపట్ల ప్రస్తుతం జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందడంతో ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భాష్యం విద్యార్థులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాత బస్ స్టాప్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ర్యాలీలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. అదేవిధంగా విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై నృత్య ప్రదర్శన ద్వారా సందేశాన్ని ఆకర్షణీయంగా వివరిస్తూ ప్రజల మనసులను దోచుకున్నారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జ్ హృదయ్ రాజ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా మాత్రమే రహదారి భద్రతను కాపాడగలం. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ప్రోత్సహించడం తప్పు. తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో జాగ్రత్త వహించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# మహిళల్లో ఆత్మవిశ్వాసం ఆర్థిక స్వావలంబనకు దోహదం

దర్శి, మేజర్‌న్యూస్: మహిళల్లో ఆత్మవిశ్వాసం వ్యాపార నైపుణ్యం ఆర్థిక స్వావ లంబనను పెంపొందించడానికి దోహదపడుతుందని కెవికే కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ అన్నారు. దర్శి మండలంలోని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో గ్రామీణ నిరుద్యోగ యువత, మహిళలకు రెసిన్ ఆర్ట్ పై వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీ నుండు 10 వరకు కె.వి.కె కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ జి.రమేష్ అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ .ఈ శిక్షణ ద్వారా గ్రామీణ మహిళలు తమ సృజనాత్మకతను ఆచరణలో పెట్టి, కొత్త ఉపాధి మార్గాలను సృష్టించుకోగలుగుతారు. అదేవిధంగా, ఈ కార్యక్రమం మహిళల్లో ఆత్మవిశ్వాసం, వ్యాపార నైపుణ్యం, ఆర్థిక స్వావలంబనను పెంపొందించడాన్ని దోహదపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా కె.వి.కె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త టి.మానస మాట్లాడుతూ రెసిన్ ఆర్ట్ అనేది ఎపోక్సీ రెసిన్‌ను ఉపయోగించి కళాఖండాలు, ఇతర వస్తువులను సృష్టించే ఒక కళారూపమని, ఇది మన్నికైన, నిగనిగలాడే ఉపరితలాన్ని సృష్టిస్తుందని, దీనిని గృహాలంకరణ, ఆభరణాలు, అనేక ఇతర రకాల కళాఖండాల తయారీలో ఉపయోగించ వచ్చునని. దీనితో మంచి ఉపాధి అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. రెసిన్ ఆర్ట్ ద్వారా జ్యువెలరీ, కీచైన్‌లు, కోస్టర్లు, నేమ్ ప్లేట్లు, హోమ్ డెకర్ వస్తువులు వంటి ఆకర్షణీయమైన, మార్కెట్లో అమ్మకానికి అనువైన ఉత్పత్తులను ఇంటి వద్దనే తయారు చేయవచ్చునన్నారు. రెసిన్ ఆర్ట్ ద్వారా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు అవి కళాకృతి అమ్మకం: మీరు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు లేదా స్థానిక మార్కెట్లలో మీ రెసిన్ కళాఖండాలను అమ్మువచ్చునన్నారు . అదేవిధంగా కస్టమ్ ఆర్డర్‌లు ద్వారా వ్యక్తులు లేదా వ్యాపారాల కోసం ప్రత్యేకమైన, వ్యక్తిగతీకరించిన రెసిన్ ఆర్ట్ పీస్‌లను సృష్టించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.







## బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలని అమృతలూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాంచారమ్మ అన్నారు. శుక్రవారం కూచిపూడి హై స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ నాంచారమ్మ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష సామాజిక ఆర్థిక విద్య ఆరోగ్య సంబంధిత సమస్యలపై బాలికలకు అవగాహన కల్పించడం వాటి పరిష్కారానికి ప్రేరేపించటం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశం అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక స్వచ్ఛంద సంస్థలు బాలికల దినోత్సవాన్ని ఆసక్తిగా ప్రేరణాత్మకంగా జరుపుతూ బాలికల హక్కులు స్వావాలంబన సమానత్వం కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా విద్యా ప్రోత్సహకాలు,బాల్య వివాహాల నివారణ చట్టాలు,ఆర్థిక సాధికారత పథకాలు,ఆరోగ్య పరిరక్షణ చర్యల ద్వారా చేపడుతున్నారన్నారు. విద్యా ప్రోత్సాహక పథకాల ద్వారా స్కూలు ఫీజులు,ఉపకరణాలు విద్య బహుమతులు అందించబడుతున్నాయన్నారు అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన బాలికలకు సూపర్వైజర్ నాంచారమ్మ బహుమతులను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు,ఇందిరా ప్రియదర్శిని,అంగన్వాడి కార్యకర్తలు సజని,దుర్గా తేజశ్రీ, గోవిందమ్మ,ఆశ కార్యకర్తలు,బాలికలు పాల్గొన్నారు.



## కూటమి నాయకులు మాట్లాడిన తీరు అభ్యంతరకరం

రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి నాయకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ గణేష్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను రేపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివరంగా ఖండిస్తుందని పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కరేటి శేషగిరిరావు తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కరేటి మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత జగన్మోహన్ రెడ్డి పట్ల కూటమి నాయకులు మాట్లాడిన తీరు అభ్యంతరకరమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీలు చిమట బాలాజీ, చిత్రాల ఒబేదు, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు నాగలక్ష్మి ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖుద్దుస్, పట్టెం శ్రీనివాసరావు,.బండ్రెడ్డి ఉమారాణి, ఖాదర్ , గోపి నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్లపాలెం మండలంలోని వివిధ పాఠశాలల ఆటల పోటీలలో ప్రతిభకనబరిచిన బాలికలకు బహుమతులు అందజేశారు. పౌష్టికాహారంను ప్రదర్శించి గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యరం వనజ, తహశీల్దార్ షాకిర్ పాషా,ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, సీడీపీఓ లక్ష్మీప్రవర్తి, మండల విద్యాశాఖాధికారి విజయశ్రీ,ప్రధానోపాధ్యాయులు పి.విజయభాస్కర్ రెడ్డి సర్పంచ్ నక్కా లలిత కుమారి,కార్యదర్శి సునీత,ఐసీడీఎస్ సూపర్వైజర్స్ నాగమల్లేశ్వరి,శేషుకుమారి, సౌజన్య అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవాని పాలెం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాతీయ బాలికా దినోత్సవం బాలికల హక్కుల గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. సిడిపిఒ లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించడానికి అలాగే బాలికల హక్కుల గురించి మరియు స్త్రీ విద్య, ఆరోగ్యం మరియు పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహనను ప్రోత్సహించడానికి జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా సూపర్వైజర్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగామాట్లాడుతూ ఈ దినోత్సవం భారత ప్రభుత్వం బేటీ బచావో బేటీ పఢావో మరియు సేవ్ ది గర్ల్ చైల్డ్ వంటి వివిధ ప్రచారాలు, కార్యక్రమాలకు అనుగుణంగా ఉంటుంది అని తెలిపారు. భారతదేశంలోని బాలికలకు మద్దతు అవకాశాలను అందించడం జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉన్న లక్ష్యం. భారతదేశంలో మనకు తెలిసినట్లుగా, లింగ అసమానత అనేది దృష్టి పెట్టవలసిన ప్రధాన సమస్యలలో ఒకటి, ఇది చట్టపరమైన హక్కులు, విద్య, వైద్య సంరక్షణ, వివాహం మొదలైన అనేక రంగాలలో ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్.శేఖర్, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు లీలావతి, దివ్య, ప్రేమలత, అంగన్వాడిటీచర్స్, కిశోరీ బాలికలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు పెద్దపీట



దర్శి, మేజర్‌న్యూస్: గంజాయి మాదకద్రవ్యాల నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు కీలక ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు దర్శి సీఐ వై.రామారావు తెలిపారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు దర్శి సర్కిల్ లోని దర్శి ముండ్లమూరు తాళ్లూరు మండలాల్లో ఇప్పటికే విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గతంలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వారి పిల్లలతో సహ రద్దీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దర్శి సర్కిల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ విషయంలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే తమ ప్రధాన ప్రాధాన్యతమని పేర్కొన్నారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. పిల్లల అడిగిందే తడువుగా అప్పుచేసి బైకులు కొనిచ్చి కష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఇటీవల ఆటో డ్రైవర్ తన కుమారునికి లక్షల రూపాయలు అప్పు చేసి బైక్ కొనివ్వగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన జరిగిందని ఆ విధంగా తల్లిదండ్రులు ఉండొద్దని సిఐ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని లేదా తక్షణ సహాయం కోసం డయల్ 112కు కాల్ చేయాలని ప్రజలకు సిఐ రామారావు విజ్ఞప్తి చేశారు.

## కోస్టల్ కమ్యూనిటీ అవగాహన సదస్సు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: సూర్యలంక మెరైన్ పీస్ ఎస్‌హెచ్ఓ, ఐజిపి మెరైన్ ఆదేశాల మేరకు కోస్టల్ కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ ఆదేశాలు మేరకు బాపట్ల ఈగల్ టీం, మెరైన్ వారు సంయుక్తంగా, రామచంద్రాపురం గ్రామ ప్రజలకు గంజాయి, డ్రగ్స్ వాడకంతో కలిగే హానికర ప్రభావాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన శిక్షల గురించి వివరంగా తెలియజేశారు. అదేవిధంగా డ్రగ్స్ సంబంధిత సమాచారం లేదా ఫిర్యాదులు ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈగల్ సెల్ బాపట్ల అధికారులు, సూర్యలంక సిఐ పాల్గొని, గ్రామస్థులను డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, సమాజం నుంచి మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.



## భూసార పరీక్షలపై అవగాహన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేముల గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం, భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డి.ఆర్.సి వ్యవసాధికారి వి.వి. శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డు గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, జీవన ఎరువుల వాడ కం గురించి వివరించారు. మండల వి.ఎ.ఎ. తిప్పస్వామి వ్యవసాయ పథకాలు, ఈ పంట గురించి వివరించారు. భూసార పరీక్షలపై అవగాహన అనంతరం ముండ్లమూరు ఎ.పిమోడల్ స్కూల్ నందు 8, 9 తరగతుల విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం గురించి శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఒంగోలు భూసార పరీక్షా కేంద్రం ఎ.డి.ఎ. యస్.సుచరిత మట్టి నమూనా సేకరణ, పరీక్షా విధానం, మొబైల్ అప్లికేషన్, టెస్టింగ్ పరికరాలు, పనిచేసే విధానం గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి శేషమ్మ మట్టి నమూనా సేకరించే డెమో చేసి చూపించినారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, టీచర్స్,వి.ఎ.ఎ.లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ చేసిన డి.ఎల్.పి.ఓ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సింగన్న పాలెం, పూరిమెట్ల గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఒంగోలు డిఎల్పిఓ ఆర్.పద్మ శుక్రవారం విచారణ చేపట్టారు. సింగన్న పాలెం పంచాయతీ సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు 11 లక్షల 61860 నిధులు ఉండగా అందులో మూడు లక్షల 98 వేల రూపాయలు గత ఏడాది మార్చి నెల 8వ తేదీన డ్రా చేశారని, గ్రామ స్వరాజ్ సైట్ నందు ద్వారా కాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి తెలియకుండా యూనియన్ బ్యాంక్ యూనియన్ నుండి డ్రా చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పూరిమెట్ల గ్రామపంచాయతీకి సంబంధించి గ్రామపంచాయతీ కార్యదర్శి తెలియకుండా 1,39260 రూపాయలు డ్రా చేశారు దీనిపై డిఎల్పిఓ ఆర్ పద్మ విచారణ చేపట్టి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అంద చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి జనార్ధన్ గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

- సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 100, 112, 181 సంప్రదించండి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సూచన



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాల్య వివాహ రహిత బాపట్ల జిల్లా దిశగా మనం కలిసికట్టుగా పనిచేదాంని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ సంయుక్తంగా తెలిపారు.శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ చే ముద్రించిన ఆపండి, బాల్యవివాహాలు - చట్ట రీత్య నేరం, ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ మరియు యంపి సంయుక్తంగా అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ను బాల్యవివాహ రహిత జిల్లా దిశగా మనం అందరక కలిసికట్టుగా పనిచేదాంని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలో 6 వ తరగతి నుంచి 10 వ తరగతి చదివే విద్యార్థులకు సమాజం లో బాలికలపై జరుగుతున్న అత్యాచారలు, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం వంటి అంశాల పై నిర్వహించిన వ్యాసరక్షణ పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు మొదటి ప్రైజ్ రూ.5 వేలు, రెండోవ ప్రైజ్ రూ.3 వేలు, మూడవ ప్రైజ్ రూ.2 వేలు నగదు తో పాటు ప్రశంసా పత్రాలను నగదు తో పాటు ప్రంశాస పాత్రలను యం పి.తెన్నేటి కృష్ణ ప్రసాద్,జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ విద్యార్థుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మరియు ఇంచార్జి జె సి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ విజయ మ్మ,జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి.రాధమాదవి, గుంటూరు, ప్రకాశం జిల్లాల జడ్పీ సి ఈ ఓ లు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వరల్డ్ మెంటల్ హెల్త్ డేపై అవగాహన సదస్సు

బాపట్ల, మేజర్‌న్యూస్: వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా బాపట్ల ఏరియా హాస్పిటల్ లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ టీమ్, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ, బాపట్ల ఆధ్వర్యంలో మానసిక వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పెరుగుతున్న ఆభద్రతా భావం, ఒంటరితనం, ప్రతి చిన్న సమస్యను ఎక్కువగా ఆలోచించడం, ఆందోళన పడడం వలన మరియు కుటుంబ సమస్యలు పనిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి వలన దిగులు , భయం,కంగారు ,గుండె దడ, నిద్ర సమస్యలు కాళ్ళు చేతు లు వణకడం కండరాలు పట్టడం వంటి మానసిక సమస్యలు, శారీరక సమ స్యలు పెరుగుతున్నాయి అని నిపుణులు వివరించారు. ఇప్పుడు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబం నుండి దూరంగ వలస వెళ్లి పనులు చేసుకోవడం, కుటుంబంలో బంధాలు బాంధవ్యాలు కుటుంబ దెబ్బ తినడం ఒంటరితనం పెరిగిపోతుంది, మానసిక సమస్యలు ఎక్కువ అవుతున్నాయి అని వివరించారు. ఈ న్యాయ అవగాహన సదస్సుకు హాస్పటల్ సూపరెంటెంట్ కే.సిద్ధార్థ, బి.లీలా కృష్ణ, దగ్గుమల్లి కిరణ్ కుమార్, డాక్టర్ ఐ.సుజాత, ఆర్ఎంఓ, ఏరి యా హాస్పిటల్ బాపట్ల, పారా లీగల్ వాలంటీర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని పరిశుభ్రత విధానంలో లోపాలుంటే తగిన చర్యలు తప్పవని ఎంపీడీవో బాబురావు అన్నారు. శుక్రవారం బాపట్ల మండలంలోని ఈతర గ్రామంలో పారిశుద్ధ పనులు ఎంపీడీవో దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ వర్షాలు పడుతున్న సమయాలలో గ్రామాలలో కార్యదర్శులు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంపీడీవో, సెక్రటరీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిఐ



పొదిలి, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలు ఆన్లైన్ మోసాలు,డిజిటల్ అరెస్ట్ మరియు ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఎస్సై వేమన ఆధ్వర్యంలో స్థానిక కళాశాల మైదానంలో జరిగింది. ఉదయం వాకర్స్‌కి సైబర్ భద్రతపై చైతన్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ లింకులు, ఫోన్ కాల్స్ మరియు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలకు లోనవకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. మహిళల భద్రత కోసం రూపొందించిన ఎల్ హెచ్ ఎం ఎస్ మొబైల్ అప్లికేషన్ వినియోగంపై ప్రజలకు పూర్తి వివరాలు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు సురక్షితంగా ఉండేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. సబ్‌ఇన్స్పెక్టర్ వేమన మహిళలపై నేరాలు, రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ నియమాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ కు సమా చారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు వాకర్స్‌కి పాం ఫ్లెట్‌లు పంపిణీ చేస్తూ, సురక్షిత డిజిటల్ ప్రవర్త న గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మానికి స్థానిక ప్రజలు మంచి స్పందన చూపారు.



## కోటి సంతకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కళాశాలలను పి.పి.పి విధానం కాకుండా ప్రభుత్వ పరంగానే మెడికల్ కళాశాలలో నిర్వహించాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు శుక్రవారం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్లను మార్కాపురం ఇంచార్జ్ అన్నా రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజరన్యూస్: 11వ తేది 33/11kV పి. నాయుడుపాలెం సబ్ స్టేషన్ వద్ద లైన్ వర్క్ జరుగును. కావున ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు సబ్ స్టేషన్ పరిదిలోని పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును.కావున పి.నాయుడు పాలెం సబ్ స్టేషన్ పరిదిలో పి.నాయుడుపాలెం పాటిమీదపాలెం, బండ్లమూడి మంచికలపాడు, చీమలమర్రి, ఎర్రగుడిపాడు మరియు తొర్రగుడిపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని .విద్యుత్ శాఖ, చీమకుర్తి, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేర రహిత జిల్లాగా బాపట్లను తయారు చేద్దాం: ఎస్పీ








సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: విచారణ దశలో ఉన్న కేసులను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వేగవంతంగా దర్యాప్తు నిర్వహించి కేసుల పెండెన్సీ పూర్తిచేసి బాపట్ల జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర అన్నారు.బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలోని సమావేశ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో మొట్టమొదటిసారిగా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. నేర సమీక్ష సమావేశంలో డిపిఓ కరెంట్ పెండింగ్స్, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలు, విచారణ దశలో ఉన్న కేసుల పురోగతి, మహిళ, మిస్సింగ్, గంజాయి, ఎస్సీ ఎస్టీ సంబంధిత కేసుల దర్యాప్తు, సైబర్ నేరాలు, శక్తి యాప్, మహిళ సంబంధిత చట్టాల గురించి నిర్వహించవలసిన అవగాహన కార్యక్రమాలు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై, రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై తీసుకోవలసిన చర్యలు గురించి, సముద్ర తీర ప్రాంతాలలో యాత్రికుల భద్రత కోసం తీసుకోవలసిన చర్యలు, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి డ్రోన్ ల వినియోగం తదితర పలు విషయాల గురించి పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసి పలు సూచనలు ఇచ్చారు.మిస్సింగ్ కేసులు, గుర్తుతెలియని వారి మరణాలకు సంబంధించిన కేసులలో దర్యాప్తు వేగవంతంగా నిర్వహించాలన్నారు. అప్పుడే ఆ కేసులలో సమర్థవంతంగా చేదించగలుగుతామన్నారు. కేసుల దర్యాప్తులో జాప్యత వహిస్తే సాక్షాదారాలు కనుమరుగయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఫోక్సో కేసులు, తీవ్రమైన నేరాలలో నిర్దిష్ట గడువులోపు దర్యాప్తు పూర్తి చేసి సంబంధిత కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ యంత్రాంగం ఎప్పుడు సంసిద్ధంగా ఉండాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 112 నుండి వచ్చే కాల్స్ కు వేగంగా స్పందించాలన్నారు. కాల్స్ రిసీవ్ చేసుకున్న వెంటనే వేగవంతంగా ఘటన స్థలానికి చేరుకొని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నేరాలను కట్టడి చెయ్యడంతో పాటు ప్రజలకు భద్రత రక్షణ కల్పించడం పోలీస్ శాఖ ప్రథమ కర్తవమని గుర్తు చేశారు.ఈ నేర సమీక్ష సమావేశంలో రేపల్లె, బాపట్ల, చీరాల డిఎస్పీలు ఏ.శ్రీనివాసరావు, జి.రామాంజనేయులు, ఏమ్.డి. మోయిన్, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, డిసిఆర్బి డిఎస్పి బాలమురళీకృష్ణ, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై కె.మాధవరావు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టు కంభం రోడ్డు నందు శుక్రవారం వాహనాలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం ప్రాణమస్తుమని వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు హెల్మెట్ ధారణ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బి రోడ్డు డబల్ రోడ్డు చేస్తున్నందువల్ల డ్రైవర్లు గమనించి వాహనాలు నడపాలని తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిని పరిశీలించి ఈ చలానా నిర్వహించారు. కార్యక్రమంలో వాహనదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.